



# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 25 | ఎడిటర్: మేనం శ్యామ్ | గురువారం 13-08-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

సంక్షేమ పథకాలు పేదలకేనా..
ఉన్నోళ్లకు కూడా వర్తించాలా..
సంక్షేమ పథకాల అసలు లక్ష్యం
పేదలకు అండగా నిలవడమే..
మధ్యతరగతి, చిన్న రైతులు,
చిన్న వ్యాపారులు కూడా ఇబ్బందులు
ఎదుర్కొంటున్నారు.
పథకాల అర్హతను అవసరం,
ఆదాయం, ఆస్తుల ఆధారంగా నిర్ణయించాలి.
ఆర్థికంగా బలమైన వారికి సమాన
ప్రయోజనాలు ఇస్తే ఖజానాపై
భారం పెరుగుతుంది.
నిజమైన పేదలకు అందాల్సిన సాయం
తగ్గే ప్రమాదం ఉంది.
సంక్షేమం అంటే ఉచితాలు,
నగదు పంపిణీ మాత్రమే కాదు..
విద్య, వైద్యం, ఉపాధి,
నైపుణ్యాభివృద్ధి కూడా సంక్షేమమే.
ప్రజలను ప్రభుత్వ సాయంపై ఆధారపడేలా
కాకుండా స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలి..
పేదలకు ప్రాధాన్యత.. అర్హులకు న్యాయం..
అవసరమైన వారికి అండ ఉండాలి..
ఇదే నిజమైన సంక్షేమ పాలన.

– కుకూట్ల వరుణ్....,
తుమ్మడం, నల్గొండ...



# డిఫాల్ట్ రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాలి..

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు!

- బకాయిల వసూళ్లకు ప్రత్యేక విధానం రూపొందించాలని దిశానిర్దేశం!
- మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను సహించేది లేదని సీఎం హెచ్చరిక!
- ఉద్దేశపూర్వకంగా డిఫాల్ట్ అయిన మిల్లులను స్వాధీనం చేసుకునే యోచన!
- మిల్లులను మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచన!
- ఐదు నియోజకవర్గాల్లో గోదాముల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్ట్!





**ప్రజా వాయిస్, హైదరాబాద్ బ్యూరో :** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లకు ప్రత్యేక విధానాన్ని రూపొందించి.. కేబినెట్ సబ్‌కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు.

**మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను సహించేది లేదు!**

బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బకాయిల వసూళ్ల విషయంలో మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

**డిఫాల్ట్ మిల్లులను స్వాధీనం చేసుకునే యోచన!**

ఉద్దేశపూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్‌మిల్లులను స్వాధీనం చేసుకుని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఈ దిశగా సాధ్యాసాధ్యాలను

మిగతా 2లో

# రూ.90 లక్షల ఇల్లు..

## అప్పుల ఒత్తిడితో దంపతుల బలవన్మరణం!

- ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడితో విషాద నిర్ణయం!
- రూ.90 లక్షల అప్పుతో ఇల్లు కొనుగోలు చేసిన దంపతులు!
- హోమ్‌లోన్ రాకపోవడంతో ఇంటిని విక్రయించినా తీరని అప్పులు!
- భర్త ఉరి.. భార్య పురుగుల మందు తాగి ఆత్మహత్య!
- తల్లిదండ్రుల మృతితో అనాథలైన ఇద్దరు చిన్నారులు!



**ప్రజా వాయిస్, నిజామాబాద్ బ్యూరో :** సొంతింటి కల ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడి కారణంగా నిజామాబాద్ నగరంలో ఓ దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. రూ.90 లక్షల అప్పుతో కొనుగోలు చేసిన ఇంటిని సైతం విక్రయించినా అప్పుల భారం తీరకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఈ విషాద నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో వారి ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారు.

**2014లో వివాహం..**
**విద్యుత్ శాఖలో ఉద్యోగం!**

నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం నాగంపేట్‌కు చెందిన శేషాల నరేశ్‌కు.. నిజామాబాద్ కోటగల్లికి చెందిన మేఘనతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. నరేశ్ తండ్రి మృతి అనంతరం కారుణ్య నియామకం కింద విద్యుత్ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఇటీవల జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఆయన నిజామాబాద్ రూరల్ ఈఆర్‌వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.

**రూ.90 లక్షల అప్పు..**
**ఇంటిని విక్రయించినా తీరని బకాయిలు!**

సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో

మిగతా 2లో

# కొండగట్టు అంజన్న హుండీలో డమ్మీ నోట్ల కట్టలు

- రూ.2.50 లక్షల నకిలీ కరెన్సీ!
- హుండీ లెక్కింపులో భారీగా డమ్మీ నోట్ల కట్టలు వెలుగులోకి!
- ఏకంగా 5 బెండళ్ల డమ్మీ నోట్లు గుర్తించిన సిబ్బంది!
- అన్నీ రూ.500 నోట్లే.. విలువ సుమారు రూ.2.50 లక్షలు!
- అసలు కరెన్సీ నుంచి డమ్మీ నోట్లను వేరు చేసిన అధికారులు!
- హుండీలోకి నకిలీ నోట్లు ఎలా వచ్చాయనే దానిపై ఆరా!

2లో



# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు హైకోర్టు బ్రేక్..

## చెల్లింపులు నిలిపివేయాలని ఆదేశం!

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు!
- తదుపరి విచారణ వరకు చెల్లింపులు చేయొద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు!
- కేవలం జీవోల ఆధారంగా పథకాలు అమలు చేస్తున్నారంటూ పిటిషన్!
- ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి!
- సెప్టెంబర్ 9న తదుపరి విచారణ!




**ప్రజా వాయిస్, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా అమలవుతున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకాలకు చట్టబద్ధత లేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. తదుపరి విచారణ వరకు ఈ పథకాల కింద ఎలాంటి చెల్లింపులు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది.

**జీవోల ఆధారంగా పథకాలు అమలు చేస్తున్నారంటూ పిటిషన్!**

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను చట్టసభల్లో ప్రత్యేక చట్టం లేదా తీర్మానం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగానే అమలు చేస్తున్నారని లాయర్ విజయ్ గోపాల్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రజాధనంతో భారీగా నిధులు ఖర్చు చేస్తున్న ఈ పథకాలకు తగిన చట్టబద్ధత లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.

**కౌంటర్ దాఖలు చేయని ప్రభుత్వం!**

ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన హైకోర్టు.. పూర్తి వివరాలతో కౌంటర్

మిగతా 2లో

# లైంగిక వేధింపుల కేసులో పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అరెస్ట్!

- పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్లు ఆరోపణలు
- ఆర్థికంగా మోసగించి, బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలి ఫిర్యాదు
- బీఎన్‌ఎస్ (BNS) చట్టంలోని పలు సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసుల చర్య
- తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం

2లో






# దేవరయాంజాల్‌లో భారీ అగ్నిప్రమాదం

- కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదాంలో చెలరేగిన మంటలు!
- కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదాంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు!
- దాదాపు 10 ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్న సిబ్బంది!
- అంతకంతకూ పెరుగుతున్న మంటలు.. తీవ్రంగా శ్రమిస్తున్న ఫైర్ సిబ్బంది!
- దట్టమైన పొగలతో పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు!
- ఘటనా స్థలంలో డీఆర్‌ఎఫ్, ఫైర్, పోలీస్, మున్సిపల్ సిబ్బంది మోహరింపు!
- భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా!

2లో

# ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య

- పీఎస్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన!
- ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయ రెస్ట్ రూమ్‌లో కానిస్టేబుల్ మృతి!
- తెల్లవారుజామున 2.30 గంటలకు ఉరి వేసుకున్నట్లు గుర్తించిన సిబ్బంది!
- ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ!
- 2024 బ్యాచ్‌కు చెందిన సాయికుమార్.. ఈ-కాప్స్ డ్యూటీకి అటాచ్!
- ఆత్మహత్యను నమ్మడం లేదంటూ కుటుంబ సభ్యుల ఆందోళన!
- పోలీస్ స్టేషన్‌లోకి దూసుకెళ్లి కంప్యూటర్, ప్రింటర్ ధ్వంసం!





# ఇందిరా గాంధీ హత్య కేసు దోషి కుమారుడికి టికెట్ పంజాబ్‌లో అకాలీ దళ్ సంచలన నిర్ణయం!

- 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు తొలి అభ్యర్థిగా సత్వంత్ సింగ్ ప్రకటన!
- ఫతేగఢ్ సాహిబ్ జిల్లా బస్సీ పఠాన్ అసెంబ్లీ నుంచి పోటీ చేయనున్న సత్వంత్!
- సత్వంత్ తండ్రి కేహర్ సింగ్.. ఇందిరా గాంధీ హత్య కేసులో దోషి!
- అకాలీ దళ్ వారిస్ పంజాబ్ దే అధ్యక్షుడు తర్సేమ్ సింగ్ ప్రకటన!
- అభ్యర్థిత్వంపై పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర చర్చ!



2లో

## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

## .. 36,353కు చేరిన సంఖ్య!

- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం!
- రాష్ట్రవ్యాప్తంగా 368 పోలింగ్ కేంద్రాలు పెంపు!
- కొత్తగా ఏర్పాటుతో మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాలు!
- అత్యధికంగా హైదరాబాద్‌లో 4,094 పోలింగ్ కేంద్రాలు!
- అత్యల్పంగా ములుగు జిల్లాలో 308 పోలింగ్ కేంద్రాలు!
- కుటుంబ సభ్యులందరూ ఒకే కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు!

**ప్రజా వాయిస్, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా అదనంగా 368 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 36,353కు చేరింది. ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా పోలింగ్ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు చేపట్టారు.హైదరాబాద్‌లో అత్యధిక పోలింగ్ కేంద్రాలు!జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 4,094 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అదే సమయంలో అత్యల్పంగా ములుగు జిల్లాలో 308 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఒకే కేంద్రంలో కుటుంబ సభ్యుల ఓటు!కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా అధికారులు మార్పులు, చేర్పులు చేపట్టారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాల విషయంలో ఇబ్బందులు లేకుండా, వారి నివాస ప్రాంతాలకు అనుగుణంగా కేంద్రాలను హేతుబద్ధీకరించినట్లు అధికారులు తెలిపారు.

## ఇందిరా గాంధీ హత్య కేసు దోషి కుమారుడికి టికెట్

## పంజాబ్‌లో అకాలీ దల్ సంచలన నిర్ణయం!

**ప్రజా వాయిస్, నేషనల్ బ్యూరో :**2027లో జరగనున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అకాలీ దల్ వారిస్ పంజాబ్ దే కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య కేసులో దోషిగా తేలిన కేహర్ సింగ్ కుమారుడు సత్వంత్ సింగ్‌ను తమ పార్టీ తొలి అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ఈ నిర్ణయం పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

**పఠాన్ నుంచి సత్వంత్ సింగ్ పోటీ!**

61 ఏళ్ల సత్వంత్ సింగ్ ఫతేగర్ సాహిబ్ జిల్లాలోని పఠాన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు పార్టీ అధ్యక్షుడు తర్సేమ్ సింగ్ ప్రకటించారు. 2027 ఎన్నికలకు సంబంధించి పార్టీ ప్రకటించిన తొలి అభ్యర్థి సత్వంత్ సింగ్ కావడం గమనార్హం.

**ఇందిరా గాంధీ హత్య కేసులో కేహర్ సింగ్!**

సత్వంత్ సింగ్ తండ్రి కేహర్ సింగ్.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యకు కుట్ర చేశారనే కేసులో దోషిగా తేలి శిక్ష అనుభవించారు. 1984 అక్టోబర్ 31న ఇందిరా గాంధీని ఆమె భద్రతా సిబ్బందిలోని ఇద్దరు వ్యక్తులు కాల్చి చంపిన విషయం తెలిసిందే.

**అమృత్‌పాల్ సింగ్ కుటుంబంతోనూ సంబంధం!**

అకాలీ దల్ వారిస్ పంజాబ్ దే అధ్యక్షుడు తర్సేమ్ సింగ్ ఈ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. ఇదే పార్టీకి చెందిన ఖదూర్ సాహిబ్ ఎంపీ అమృత్‌పాల్ సింగ్ తండ్రి తర్సేమ్ సింగ్ కూడా ప్రస్తుతం అస్సాం జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. 2023లో అజ్నాలా పోలీస్ స్టేషన్‌పై జరిగిన దాడి కేసులో ఆయన జైలులో ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సత్వంత్ సింగ్‌కు పార్టీ టికెట్ ఇవ్వడం పంజాబ్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## డిఫాల్ట్ రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాలి..

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు!

**మొదటి పేజీ తరువాయి**

పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

**ఐదు నియోజకవర్గాల్లో గోదాముల నిర్మాణం!**

మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో గోదాముల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని సూచించారు. ధాన్యం అధికంగా దిగుబడి అయ్యే ప్రాంతాల ను ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేయాలని తెలిపారు.

**ఉపాధి హామీ నిధులతో గోదాములు.. జిల్లాకు నోడల్ అధికారి!**

గోదాముల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సివిల్ సప్లయిస్ శాఖకు సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ యువతకు ఆర్మీ ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు

# .. జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లు!

- సీఎం రేవంత్‌రెడ్డితో సదరన్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్ భేటీ!
- ఆర్మీ నియామకాలకు ముందే యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సీఎం ప్రతిపాదన!
- జిల్లా కేంద్రాల్లో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఆర్మీ!
- విపత్తుల సమయంలో ఆర్మీ మరింత చురుగ్గా సేవలు అందించాలని సీఎం విజ్ఞప్తి!
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై కూడా చర్చ!



**ప్రజా వాయిస్, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ యువతకు ఆర్మీ ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేయనుంది. భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర యువతకు ఆర్మీ నియామకాల్లో అవకాశాలు, విపత్తుల సమయంలో సైన్యం అందించే సహాయం, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు తదితర అంశాలపై చర్చించారు.

**ఆర్మీ రిక్రూట్‌మెంట్లకు ముందే శిక్షణ!**

తెలంగాణకు చెందిన యువత ఎక్కువగా ఆర్మీలో ఎంపికయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం, సదరన్ కమాండ్ కలిసి పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆర్మీలో చేరేందుకు ఆసక్తి ఉన్న ప్రాంతాలను గుర్తించి అనువైన జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా జరిగే ఆర్మీ నియామకాలకు ముందుగానే యువతకు అవసరమైన శిక్షణ అందిస్తే మరిన్ని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

**జిల్లా కేంద్రాల్లో ట్రైనింగ్ సెంటర్లకు గ్రీన్ సిగ్నల్!**

సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనపై లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలోని ఆయా జిల్లా కేంద్రాల్లో ఆర్మీ నియామకాలకు ముందస్తుగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దీంతో ఆర్మీలో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ యువతకు స్థానికంగానే శిక్షణ పొందే అవకాశం లభించనుంది.

**విపత్తుల సమయంలో ఆర్మీ సహాయం పెంచాలి!**

భేటీలో విపత్తు నిర్వహణ అంశం కూడా చర్చకు వచ్చింది. తెలంగాణలో వరదలు, ఇతర ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సహాయక చర్యల్లో ఆర్మీ మరింత చురుగ్గా పాల్గొనాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కార్యక్రమాల్లో సైన్యం సహకరించాల్సిన అవసరాన్ని వివరించారు. దీనిపై స్పందించిన లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్.. విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకునేలా స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.

## దేవరయాంజాల్‌లో భారీ అగ్నిప్రమాదం

**ప్రజా వాయిస్, మేడ్చల్ బ్యూరో :** మేడ్చల్ జిల్లా దేవరయాంజాల్‌లోని కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భారీగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు.

**10 ఫైరింజన్లతో మంటల అదుపు!**

గోదాంలో మంటలు భారీగా వ్యాపించడంతో దాదాపు పది ఫైరింజన్లను రంగంలోకి దించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మంటలు అంతకంతకూ పెద్ద ఎత్తున చెలరేగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది.

**దట్టమైన పొగలతో స్థానికుల్లో భయం!**

అగ్నిప్రమాదం కారణంగా గోదాం పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**ఘటనా స్థలంలో భారీగా సిబ్బంది మోహరింపు!**

సమాచారం అందుకున్న వెంటనే డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్, మున్సిపల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

**భారీగా ఆస్తి నష్టం.. కారణం తెలియాల్సి ఉంది!**

ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదంలో గోదాంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత నష్టం, ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలో కానిస్టేబుల్ ఆత్మహత్య



**ప్రజా వాయిస్, హైదరాబాద్ బ్యూరో :**హైదరాబాద్ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలోని రెస్ట్ రూమ్‌లో కానిస్టేబుల్ జె. సాయికుమార్ ఉరి వేసుకున్నట్లు సిబ్బంది గుర్తించారు. రాత్రి విధుల్లో ఉన్న సాయికుమార్ తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

**ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది!**

సాయికుమార్‌ను వెంటనే సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

**ఈ-కాప్స్ డ్యూటీ కోసం ఏసీపీ కార్యాలయానికి అటాచ్!**

సాయికుమార్ 2024 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్‌గా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ–కాప్స్ డ్యూటీ కోసం ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి ఓ గదిలో ఉంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

**పోలీసులపై కుటుంబ సభ్యుల అనుమానాలు!**

మరోవైపు సాయికుమార్ మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆయన ఆత్మహత్య చేసుకోలేదని ఆరోపిస్తూ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. రక్తపు మరకలు ఎలా వచ్చాయంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు హైకోర్టు బ్రేక్..

## చెల్లింపులు నిలిపి వేయాలని ఆదేశం!

**మొదటి పేజీ తరువాయి**

అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే నాలుగు వారాలు గడిచినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**చెల్లింపులు నిలిపివేయాలని ఆదేశం!**

తదుపరి విచారణ వరకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఎలాంటి చెల్లింపులు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. కేసు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 9న జరగనుంది.

**లబ్ధిదారుల్లో ఆందోళన!**

పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహాలకు ఆర్థిక సహాయం అందించేందుకు తెలంగాణలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలవుతున్నాయి. హైకోర్టు తాజా ఆదేశాలతో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న, కొత్తగా ఆర్థిక సాయం పొందాల్సిన లబ్ధిదారుల్లో ఉత్కంఠ నెలకొంది. తదుపరి విచారణలో ప్రభుత్వం దాఖలు చేసే కౌంటర్, కోర్టు తీసుకునే నిర్ణయం ఈ రెండు పథకాల భవిష్యత్ అమలుపై కీలకంగా మారనుంది.




## లైంగిక వేధింపుల కేసులో

## పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అరెస్ట్!

**హైదరాబాద్ (ప్రజా వాయిస్ ప్రతినిధి):** తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ (BRS) సీనియర్ నేత రేగా కాంతారావును పంజాగుట్ట పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఓ మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దోపిడీకి పాల్పడటంతో పాటు, ఆర్థికంగా మోసం చేసి బెదిరింపులకు గురిచేశారనే ఆరోపణలపై పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.

**ఫిర్యాదులోని ముఖ్యాంశాలు..**

పెళ్లి పేరుతో వంచన.. బాధితురాలు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు.. 2022లో ఓ ఇంటర్వ్యూ సందర్భంగా ఆమెకు మాజీ ఎమ్మెల్యేతో పరిచయం ఏర్పడింది. యూట్యూబ్ చానల్ ఏర్పాటు పేరిట ఆమెను నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లైంగిక సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపించారు.

**ఆర్థిక మోసం – బెదిరింపులు..**

రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడుల పేరిట తన వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి, తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత ఫొటోలను అడ్డం పెట్టుకుని తనను బ్లాక్‌మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వివరించారు.రంగంలోకి దిగిన పోలీసులు:బాధితురాలి నుంచి అందిన పక్కా ఆధారాలు, లిఖితపూర్వక ఫిర్యాదును పరిశీలించిన పంజాగుట్ట పోలీసులు భారతీయ న్యాయ సంహిత (BNS) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అనంతరం బుధవారం ఆయనను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చూపించారు. ఈ వ్యవహారంలో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.ప్రముఖ మాజీ ప్రజాప్రతినిధిపై తీవ్రమైన లైంగిక వేధింపుల కేసు నమోదు కావడం, అరెస్ట్ జరగడం ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## కొండగట్టు అంజన్న హుండీలో డమ్మీ నోట్ల కట్టలు

**ప్రజా వాయిస్, జగిత్యాల బ్యూరో :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో అసలు కరెన్సీ నోట్లతో పాటు భారీగా డమ్మీ నోట్ల కట్టలు బయటపడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ సిబ్బంది లెక్కిస్తున్న సమయంలో ఈ డమ్మీ నోట్లను గుర్తించారు.

**5 బెండళ్ల డమ్మీ నోట్లు.. అన్నీ రూ.500 నోట్లే!**

హుండీలో మొత్తం 5 బెండళ్ల డమ్మీ నోట్ల కట్టలు లభించినట్లు తెలుస్తోంది. వీటి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని అధికారులు గుర్తించారు. డమ్మీ నోట్లన్నీ రూ.500 నోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అసలు కరెన్సీతో కలిసిన నకిలీ నోట్లను సిబ్బంది వేరు చేశారు.

**ఉన్నతాధికారులకు సమాచారం.. పరిశీలన!**

హుండీ లెక్కింపు సమయంలో డమ్మీ నోట్లు బయటపడటంతో ఆలయ సిబ్బంది వెంటనే వాటిని అసలు కరెన్సీ నుంచి వేరు చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అధికారులు డమ్మీ నోట్లను పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. హుండీలోకి ఇంత పెద్ద మొత్తంలో డమ్మీ నోట్ల కట్టలు రావడం ఆలయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది.

**ఎవరు వేశారు.. ఎందుకు వేశారు?**

హుండీలోకి డమ్మీ నోట్ల కట్టలు ఎలా వచ్చాయనే దానిపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. వాటిని ఎవరు హుండీలో వేశారు? ఉద్దేశపూర్వకంగానే డమ్మీ నోట్లను సమర్పించారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డమ్మీ నోట్లపై ఉన్న వివరాలను పరిశీలించిన తర్వాతే ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**గతంలోనూ హుండీలో లేఖలు..**

కొన్ని నెలల క్రితం కొండగట్టు అంజన్న ఆలయ హుండీల్లో భక్తులు రాసిన లేఖలు పెద్ద సంఖ్యలో బయటపడటం కూడా చర్చనీయాంశంగా మారింది. ఆలయ పరిసరాల్లో వసతులు, ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరుతూ భక్తులు లేఖలు రాసి హుండీలో వేశారు. తాజాగా డమ్మీ నోట్ల కట్టలు బయటపడటంతో కొండగట్టు ఆలయంలో హుండీ లెక్కింపు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# రూ.90 లక్షల ఇల్లు.. అప్పుల ఒత్తిడితో దంపతుల బలవన్మరణం!

**మొదటి పేజీ తరువాయి**



నరేశ్ గతేడాది సుమారు రూ.90 లక్షల అప్పు చేసి ఓ ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తీసుకున్న అప్పును హోమ్‌లోన్ ద్వారా తీర్చేయాలని భావించినప్పటికీ ఆశించిన స్థాయిలో రుణం మంజూరు కాలేదు. దీంతో అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి పెరిగింది. చివరకు కొనుగోలు చేసిన ఇంటిని విక్రయించి కొంతమేర బకాయిలు చెల్లించినప్పటికీ ఇంకా అప్పులు మిగిలిపోయాయి. దీంతో నరేశ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు పోలీసులు తెలిపారు.

**భర్త ఉరి.. భార్య పురుగుల మందు సేవనం!**

ప్రస్తుతం వినాయక్‌నగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్న దంపతులు మంగళవారం విషాదకర నిర్ణయం తీసుకున్నారు. నరేశ్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా.. మరో గదిలో మేఘన పురుగుల మందు సేవించిన స్థితిలో కనిపించారు. కుటుంబ సభ్యులు వారిని ఆస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఇద్దరూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

**కిటికీలోంచి చూడటంతో వెలుగులోకి ఘటన!**

మేఘన తల్లి ఫోన్ చేసిన సమయంలో కుమార్తె సరిగా మాట్లాడకపోవడంతో అనుమానం వచ్చింది. కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి తలుపు తీయాలని కోరినా స్పందన లేకపోవడంతో కిటికీ ద్వారా లోపలికి వెళ్లి చూడగా దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

**సూసైడ్ నోట్ స్వాధీనం.. పిల్లల భవిష్యత్తుపై ఆందోళన!**


వారి ఇంట్లో లభించిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడే తన నిర్ణయానికి కారణమని నరేశ్ పేర్కొన్నట్లు అధికారులు తెలిపారు. పిల్లల భవిష్యత్తును జాగ్రత్తగా చూసుకోవాలని, తమపై ఉన్న కోపాన్ని చిన్నారులపై చూపవద్దని అందులో కోరినట్లు సమాచారం. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తుపై కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చెందుతున్నారు.



# దేశభక్తిని పెంపొందించేందుకే 'హర్ ఘర్ తిరంగా'

- మంథని పురవీధుల్లో ఘనంగా తిరంగా ర్యాలీ
- పాల్గొన్న బీజేపీ నేత చంద్రుపట్ల సునీల్ రెడ్డి


**ప్రజా వాయిస్ మంథని** ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించి, జాతీయ సమగ్రతను కాపాడడమే లక్ష్యంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీకి ఆయన హాజరై జెండా ఊపి ప్రారంభించారు. గాంధీ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన, భారీ జాతీయ పతాకంతో మంథని పురవీధుల గుండా అంబేద్కర్ చౌక్ వరకు కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ— దేశ ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చే దృఢ సంకల్పంతోనే ప్రధాని మోదీ ఈ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, బలిదానాల వల్ల లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ ప్రభుత్వం భారత్‌ను ప్రపంచంలోనే విశ్వగురువుగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులతో పాటు సుమారు వెయ్యి మందికి పైగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# జోరుగా పేకాట..!

- జిల్లాలో విచ్చలవిడిగా శిబిరాలు ఏర్పాటు
- వివిధ ప్రాంతాల నుంచి జూదరులు
- దాడులు చేస్తున్నా ఆగని ఆటలు
- ఫంక్షన్ హాల్ కేంద్రాలుగా నిర్వహణ

**ప్రజా వాయిస్ కౌటాల.**/ఆసిఫాబాద్.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ జిల్లా ప్రశాంతంగా ఉన్న జిల్లా, నేడు పేకాట కేరాఫ్ గా మారుతోంది. జిల్లాలో విచ్చలవిడిగా పేకాట శిబిరాలు వెలిశాయి. సులువుగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో కొందరు జూదం బాట పడుతున్నారు. సంపాదన మొత్తం ఇందులో కూడబెట్టి కుటుంబాలను కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. జిల్లా లోని కౌటాల, వాంకిడి, చింతలమానెపల్లి, దహె గాం, పెంచికల్పేట్, బెజ్జూర్, సిర్పూర్(టి), జైనూర్ మండలాల్లో జోరుగా పేకాట ఆడుతున్నారు. అలాగే ఆసిఫాబాద్ పట్టణానికి సమీపంలోని గ్రామ శివారుల్లో, కాగజ్ నగర్ పట్టణంలోనూ ఆట కొనసాగుతోంది. జిల్లాలోని అడవులు, తోటల్లో సైతం పేకాట స్థావరాలు ఏర్పాటు చేస్తున్నారు.



**బిట్ కాయిన్స్ రూపంలో..?**

జూదరులు సైతం ఆధునిక కాలంలో పేకాట కోసం కొత్త పద్ధతులు అవలంభిస్తున్నారు. నగరాలకే పరిమితమైన బిట్ కాయిన్స్ చట్టవ్యతిరేకమైన ఆటలకు వినియోగిస్తున్నారు. రూ.5వేల నుంచి రూ.50 వేల వరకు వివిధ రూపాల్లో బిట్ కాయిన్స్ తో ఆటలు ఆడిస్తున్నట్లు సమాచారం. పేకాట ఆడే వారు ముందుగానే నగదు చెల్లించి బిట్ కాయిన్స్ తీసుకొని పేకాటలో కూర్చుంటున్నారు. వేగంగా లావాదేవీలు జరగడంతో పాటు గోప్యత కోసం బిట్ కాయిన్స్ వినియోగించి ఆటలు ఆడుతున్నట్లు తెలుస్తోంది.

**ఫంక్షన్ హాళ్లు కేంద్రాలుగా..**

జిల్లాలోని కొన్ని ఫంక్షన్ హాళ్లు జూద కేంద్రాలుగా మారుతున్నాయి. రోజుకు వేలల్లో డబ్బులుకాగజ్ నగర్ పట్టణంలోని డాడానగర్ సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పేకాట ఆడుతున్న 19 మందిని ఈ నెల 4న పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.76,700 నగదు, 19 సెల్ ఫోన్లు, 25 పేకాట కార్డులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అలాగే ఫంక్షన్ హాల్ యజమానిపై కేసు నమోదు చేశారు. పలువురు జూదరులతో పాటు హాల్ యజమాని పరారీలో ఉన్నారు. ఫం క్షన్ హాల్ వేదికగా పేకాట ఆడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

**ప్రతీకాత్మక చిత్రం**

ముట్టచెబుతూ ఫంక్షన్ హాళ్లను అడ్డాలుగా మార్చు కుంటున్నారు. ఒకేచోట కాకుండా హాళ్లు మారుస్తూ జూదాన్ని కొనసాగిస్తున్నారు. స్థానికులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వారు సుదూర ప్రాంతాల నుంచి పేకాట కోసం కార్లలో వస్తున్నారు. మం చిర్యాల, రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాం తాల నుంచి జిల్లాకు వస్తున్నారు. మరోవైపు పేకాట సమాచారం రాగానే.. కొందరు పోలీసులు పేకాట ఆడేవారికి ముందుగానే దాడుల సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఏటా జిల్లాలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు చేసి కేసు లు నమోదు చేస్తున్నారు.

**కఠిన చర్యలు తప్పవు**

జిల్లాలో చట్ట విరుద్ధమైన ఆటలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటాం. పేకాట వ్యసనం బారిన పడితే కుటుంబాలు రోడ్డున పడు తాయి. పేకాట స్థావరాలపై తరుచూ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నాం. పేకాట ఆడేవారి పూర్తి వివరాలను సేకరిస్తు న్నాం. పేకాట నిర్వహణకు సహకరించే వారిపై సైతం కేసులు నమోదు చేస్తాం. పేకాట అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాం. అని పోలీసులు చెపుతున్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- పీఆర్సీ నీ వెంటనే ప్రకటించాలి
- పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలి
- సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్దించాలి
- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

**ప్రజా వాయిస్.. వనపర్తి** ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బడికల రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి స్వామి, సభ్యులు రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# నేలకొండపల్లి అట్టహాసంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం!

- దేశ సమగ్రతకు తిరంగా ప్రతీక, ఉత్సాహంగా పాల్గొన్నవిద్యార్థులు
- ర్యాలీ జాతీయ జెండా మన ఆత్మగౌరవ ప్రతీక
- రాష్ట్ర నాయకుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి
- మాతృభూమి సేవలో యువత ముందడుగు వేయాలని పిలుపు

**ప్రజా వాయిస్ ఖమ్మం బ్యూరో:** కన్యాకుమారి నుంచి కాశ్మీరం వరకు దేశమంతా స్వాతంత్ర్య సంబరాల శోభ సంతరించుకున్న వేళ, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం మువ్వన్నెల జండాలు రెప రేపలాడాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కమిటీ నేతృత్వంలో బుధవారం నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ వినూత్నంగా, జాతీయ భావాన్ని ప్రతి గుండెలో రగిలించింది. పట్టన కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గౌతమి జూనియర్ కళాశాల, గౌతమ్ హై స్కూల్, ఎవర్ గ్రీన్, సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ విధ్యార్దులు పాల్గొన్నారు. ప్రతి విద్యార్ధి మువ్వన్నెల జెండాలు చేతబూని, యువత, ప్రజాప్రతినిధులు ఒక్కటై అడుగులేస్తుంటే నేలకొండపల్లి వీధులన్నీ త్రివర్ణ శోభతో ముస్తాబయ్యాయి. భారత్ మాతాకీ జై, వందేమాతరం అనే దేశభక్తి నినాదాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి.ఈ ఘన సమారోహానికి ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదు.. అది ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి, సార్వభౌమత్వానికి, ఐక్యతకు సజీవ ప్రతీక. మన మాతృభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, తిరంగా ర్యాలీ పాలేరు అసెంబ్లీ ఇన్చార్జ్ అనంతు ఉపేందర్ గౌడ్, మండల తిరంగా ర్యాలీ కన్వీనర్ సూరేపల్లి జ్ఞాన రత్నం పర్యవేక్షణలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుండు అజయ్, సురేష్, హనుమంతు, సాగర్, మన్నె కృష్ణయ్య, గోవిందు, సురేష్, బాజా రామకృష్ణ, దివాకర్, గోపి, అనిల్ హర్ష, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# కౌన్సిల్ పెట్టడానికి భయమెందుకు?

- ఐదు నెలలైనా రామగుండం నగరపాలక సంస్థ సమావేశం ఏదీ?
- ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంపై ప్రిన్సిపల్ సెక్రటరీకి బీఆర్ఎస్ ఫిర్యాదు
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ పటేల్ మండిపాటు

**ప్రజా వాయిస్ గోదావరిఖని** పెద్దపల్లి జిల్లా రామగుండం నగరపాలక సంస్థలో గత ఐదు నెలలుగా ఒక్క కౌన్సిల్ సమావేశం కూడా నిర్వహించకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ నిబంధనలను బేఖాతరు చేస్తూ సమావేశాలు జరపకపోవడంపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బొడ్డు రవీందర్ మాట్లాడుతూ..ఐదు నెలలుగా కౌన్సిల్ నిర్వహించకపోతే ప్రజల సమస్యలను ఎక్కడ చర్చించాలి? ఇది అధికారుల నిర్లక్ష్యమా.. లేక ప్రభుత్వమే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదా? అని ప్రశ్నించారు. నిబంధనలను పక్కన పెట్టి కౌన్సిల్ సమావేశాలను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనన్నారు. ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్ల గొంతును కౌన్సిల్‌లో వినిపించకుండా చేయడం పౌరుల హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. కౌన్సిల్ పాలకుల జాగీరు కాదు! ప్రజా సమస్యలపై ప్రశ్నలు ఎదుర్కొనే ధైర్యం లేకనే కౌన్సిల్ సమావేశాలను వాయిదా వేస్తున్నారా? ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని, కౌన్సిల్ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలి. కౌన్సిల్ అనేది పాలకుల జాగీరు కాదు.. ప్రజల వేదిక. ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వం స్పందించే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం అని ఆయన స్పష్టం చేశారు.

# జన్నారంలో క్షుద్రపూజల కలకలం

- భారీ చెట్లకు బొమ్మలు, ఇనుప మేకులు



**ప్రజా వాయిస్ /మంచిర్యాల క్రైమ్** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్పల్లి పల్లె ప్రకృతి వనంలో క్షుద్రపూజలు జరిగినట్లు స్థానికులు గుర్తించడంతో గ్రామంలో తీవ్ర కలకలం రేగింది.ప్రకృతి వనంలోని ఒక భారీ వృక్షానికి పచ్చ, పసుపు రంగుల బొమ్మలను ఇనుప మేకులతో కొట్టి ఈ క్షుద్రపూజలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఉదయం వనానికి వెళ్లిన స్థానికులు ఈ దృశ్యాలను చూసి హ్రాద్రుతులయ్యారు. ఈ వింత ఆచారాలు మరియు చేతబడుల తరహా పూజల కారణంగా గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలే నిర్మానుష్యంగా ఉండే ప్రకృతి వనంలోకి వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని... మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఆశ్రమ పాఠశాలల్లో డీడీ జాదవ్ అంబాజీ విస్తృత తనిఖీలు

- సోమిని ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస, విద్యార్థులతో కలిసి భోజనం

**.ప్రజా వాయిస్ కాగజ్ నగర్.** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ విస్తృతంగా తనిఖీ చేశారు. మంగళవారం బెజ్జూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అనంతరం సోమిని ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేసి రాత్రి పాఠశాలలోనే బస చేశారు. విద్యా ప్రమాణాలు, వసతి సౌకర్యాలు, భోజనం, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.బుధవారం ఉదయం సోమిని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎట్టిగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. అనంతరం కామర్గాం, ఏలూర్, సల్గుపల్లి, కుంటన్ మానేపల్లి, ఖేతిని ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యాబోధన, భోజన నాణ్యత, భవనాలు, పరిసరాల పరిశుభ్రతను సమగ్రంగా పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వైద్యం, పౌష్టికాహారం, సురక్షిత వసతి కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ లక్ష్యమని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లోనే బస చేసి విద్యార్థులతో భోజనం చేసిన తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో మళ్ళీ ఎలక్షన్...??





- మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికల నియమావళి ప్రకారం పోటీ చేసిన 11 వ వార్డ్ కౌన్సిలర్.... సిలివేరు
- అనర్హ్వత వేటు పడితే మళ్ళీ కౌన్సిలర్ ఎలక్షన్ వచ్చే ఛాన్స్
- ప్రభుత్వ రేషన్ డీలర్గా ఉంటూ కౌన్సిలర్ల గా కొనసాగడంపై ఫిర్యాదు
- 2019 మరియు భారత రాజ్యాంగంలోని 243-V అధికరణ ప్రకారం అనర్హ్వత పడే ఛాన్స్
- కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు కాంగ్రెస్ నాయకుల మెమోరాండం అందచేత

**ప్రజా వాయిస్ వరంగల్** :వర్ధన్నపేట మున్సిపాలిటీ 11వ వార్డులో రాజకీయ కలకలం రేగింది. నిబంధనలకు విరుద్ధంగా పోటీ చేసి కౌన్సిలర్‌గా కొనసాగుతున్న సిలివేరు కుమార్‌పై అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ లాభదాయక పదవిలో ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయడం తీవ్ర నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని, దీంతో 11వ వార్డుకు మళ్లీ ఎన్నికలు వచ్చే అవకాశం కనిపిస్తోందని స్థానికంగా చర్చ జరుగుతోంది.

**ఎన్నికల నియమావళి ఉల్లంఘన.. మళ్లీ ఎలక్షన్ నిర్వహిస్తారా ??**

తెలంగాణ మున్సిపల్ చట్టం–2019 మరియు భారత రాజ్యాంగంలోని 243–V అధికరణ ప్రకారం.. ప్రభుత్వ నుండి వేతనం, గౌరవ వేతనం లేదా కమిషన్ పొందే ఏ వ్యక్తి కూడా లాభదాయక పదవి (Office of Profit) కిందకు వస్తారు. తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే రేషన్ డీలర్లు ప్రభుత్వ లాభదాయక పదవుల్లో ఉన్నట్లే పరిగణించబడతారు.ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజాప్రతినిధిగా పోటీ చేసే అభ్యర్థి ఎలాంటి ప్రభుత్వ లేదా లాభదాయక పదవిలో ఉండకూడదు.పోటీ చేయడానికి ముందే తన ప్రభుత్వ పదవికి రాజీనామా చేసి, ఆ రాజీనామా ఆమోదం పొందిన పత్రాన్ని నామినేషన్ సమయానికే దాఖలు చేయాల్సి ఉంటుంది.కాబట్టి రేషన్ డీలర్‌గా కొనసాగుతూ కౌన్సిలర్‌గా ఎన్నికైనా 11 వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన సిలివేరు కుమారస్వామి పైన తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్ వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ కి విహారంగాన్ని అందజేశారు. అనంతరం ఈగ దామోదర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ గ కొనసాగుతూ మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా కొనసాగడం అది స్పష్టమైన ఎన్నికల నిబంధనల ఉల్లంఘనే అవుతుందనీ 11వ వార్డు కౌన్సిలర్ సిలివేరు కుమార స్వామి ఒకవైపు ప్రభుత్వ రేషన్ డీలర్‌గా కమిషన్ పొందుతూనే, మరోవైపు కౌన్సిలర్‌గా పదవిలో కొనసాగుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ఉల్లంఘనపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్వో (తహశీల్దార్)కు మెమోరాండం అందజేయడం జరిగిందని తెలిపారు.

**కౌన్సిలర్‌పై అనర్హ్వత వేటు పడేనా?**

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రేషన్ డీలర్‌గా ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయడం అనర్హతకు దారితీస్తుంది. కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటే, సదరు కౌన్సిలర్‌పై అనర్హత వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే వర్ధన్నపేట 11వ వార్డులో మళ్లీ ఉప ఎన్నిక (By-Election) నిర్వహించాల్సి వస్తుంది. దీంతో వర్ధన పట్టణంలో సర్వత్ర మళ్లీ ఎలక్షన్ జరుగుతుందేమో మన కోణంలోనే బహిరంగ చర్చలు జరుగుతున్న పరిస్థితి.. దీంతో వర్ధన్నపేట మున్సిపాలిటీలో 11వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన భరోసా పార్టీకి చెందిన సిల్వర్ కుమారస్వామి పార్టీలో కొనసాగుతారా లేక డీలర్ షిప్ ను కొనసాగిస్తారా అనే దానిపై బారాస పార్టీలో గందరగోళం నెలకొంది.. ఇది ఏమైనా ప్రభుత్వ లాభదాయక పదవిలో ఉంటూ చట్టాన్ని ఉల్లంఘించిన కౌన్సిలర్‌పై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.




## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

- రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ
- నందిగామ గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ప్రజావాయిస్/షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో దేశభక్తి పూరితంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో గ్రామ వీధుల్లో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాఠశాల విద్యార్థులతో చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని భారత్ మాతా కీ జై వందేమాతరం అంటూ చేసిన నినాదాలతో నందిగామ గ్రామం మారుమోగింది.ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై గౌరవప్రదంగా జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు దేశభక్తిని చాటుకోవడంలో నందిగామ గ్రామం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నరసింహ, బి. కృష్ణ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, జాగాయ, అగ్గి ప్రవీణ్, శ్రీశైలం,స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# ముగ్గురు ఆడబిడ్డలు.. మగబిడ్డ పుట్టినా మిగిలినది విషాదమే

- నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బాలింత ఆత్మహత్య
- ప్రసవం జరిగిన వారం రోజులకే విషాద నిర్ణయం
- ముగ్గురు ఆడపిల్లల తర్వాత మగబిడ్డకు జన్మనిచ్చిన మమత
- అత్తింటి వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ
- ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులపైనా సమగ్ర విచారణ అవసరం

**ప్రజా వాయిస్, నల్గొండ:** ఒక తల్లి బిడ్డకు జన్మనిచ్చింది.. అదే బిడ్డకు పుట్టిన వారం రోజులకే తల్లి దూరమైంది. పేగుతెంచుకుని పుట్టిన నలుగురు బిడ్డలను వదిలి ఓ తల్లి తీసుకున్న విషాద నిర్ణయం నల్గొండలో కలకలం రేపింది. మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన మమత ప్రసవం జరిగిన వారం రోజులకే నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆత్మహత్యకు పాల్పడింది. ఆసుపత్రి ప్రాంగణంలోని చెట్టుకు ఉరేసుకుని ఆమె బలవన్మరణానికి పాల్పడిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.మమతకు ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు ఉండగా.. ఈసారి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఎన్నో ఆశలతో బిడ్డను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన సమయంలోనే ఆమె ప్రాణాలు తీసుకోవడం కుటుంబ సభ్యులను విషాదంలోకి నెట్టింది. పాలిచ్చి పెంచి, నడక నేర్పి, బడికి పంపి, తన కళ్లముందు ఎదుగుతున్న బిడ్డను చూడాల్సిన తల్లి.. పసిబిడ్డను తనివితీరా చూసుకోకముందే శాశ్వతంగా దూరమైంది.

**ఎందుకమ్మా..**
**అంత పెద్ద నిర్ణయం తీసుకున్నావు..**

నీ పేగుతెంచుకుని పుట్టిన నలుగురు బిడ్డలు నీ కళ్లముందు కదలాడలేదా..నీ కోసం ఎదురుచూస్తున్న చిన్నారుల భవిష్యత్తు గుర్తుకు రాలేదా..నీ ఒడిలో పెరగాల్సిన పసిబిడ్డకు నువ్వు లేకుండా ఎలా ఉంటుంది..అనే ప్రశ్నలు ఈ ఘటనను చూసిన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తున్నాయి. వరుసగా ముగ్గురు ఆడబిడ్డలను కనిన తల్లి.. భూదేవిలా ఓర్పు వహించి ఈసారి మగబిడ్డకు జన్మనిచ్చింది. కానీ ఆ బిడ్డను తనివితీరా చూసే అవకాశం కూడా ఆమెకు దక్కకపోవడం విషాదకరం.అయితే మమత ఇంతటి



కఠిన నిర్ణయం తీసుకునేంతగా ఏ బాధను అనుభవించిందన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆమె ఆరోగ్యం బాగోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్న నేపథ్యంలో ప్రసవానంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సిబ్బంది ఎంతవరకు పర్యవేక్షించారు.. కుటుంబ సభ్యులు ఆమెకు తగినంత ధైర్యం చెప్పారా..ఆమె మానసికంగా ఏదైనా ఒత్తిడిలో ఉందని ఎవరైనా గుర్తించారా..అన్న కోణాల్లోనూ విచారణ జరగాల్సిన అవసరం ఉంది.మరోవైపు అత్తింటి వేధింపుల కారణంగానే మమత తీవ్ర మనస్తాపానికి గురైందని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. కుటుంబంలో కొంత కాలంగా మనస్పర్థలు, గొడవలు ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత..కుటుంబ కలహాలు ఏ స్థాయిలో ఉన్నాయి..ప్రసవం అనంతరం ఆమె ఎదుర్కొన్న పరిస్థితులు ఏమిటి.. అనే అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఒక తల్లి ప్రాణం పోయిన తర్వాత కారణం వెతకడం కంటే.. ఆమె బాధను ముందే గుర్తించి అండగా నిలవడం ఎంతో ముఖ్యం. ప్రసవం తర్వాత మహిళలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా కూడా కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది అండగా ఉండాల్సిన అవసరాన్ని మమత ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. మమతకు ఎదురైన బాధ మరే తల్లికీ రాకూడదు. ఓ తల్లి తన బిడ్డలను వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏ కుటుంబంలోనూ రాకూడదు.

## రెండు దొంగతనం కేసుల్లో నిందితులకు మూడేళ్ల జైలు

- ట్రాక్టర్ బ్యాటరీలు, బైక్ చోరీ కేసుల్లో కోర్టు తీర్పు
- జరిమానా చెల్లించకుంటే అదనంగా ఏడు రోజుల జైలు
- ఒక కేసులో ఇద్దరికి శిక్ష.. మరో కేసులో ఒకరికి శిక్ష
- దర్యాప్తు సిబ్బందిని అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



**జా వాయిస్ / నల్గొండ క్రైమ్:** దొంగతనాలకు పాల్పడే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ట్రాక్టర్ బ్యాటరీలు, బైక్ దొంగతనం కేసుల్లో నిందితులకు నల్గొండలోని III అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు తెలిపారు. కనగల్ పీఎస్ క్రైం నంబర్ 118/2024, CC No.969/2025 కేసులో BNS సెక్షన్ 303(2) కింద సముద్రాల కృష్ణ, షేక్ టిప్పు సుల్తాన్‌లకు కోర్టు శిక్ష విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. మరో కేసు క్రైం నంబర్ 115/2025, CC No.955/2025లో BNS సెక్షన్ 305(b) కింద సముద్రాల కృష్ణకు మూడేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఏడు రోజుల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో మరో నిందితుడు షేక్ టిప్పు సుల్తాన్‌ను కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. కేసుల దర్యాప్తులో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి కనగల్ ఎస్ఐ పి. విష్ణుమూర్తి, ప్రస్తుత ఎస్ఐ కె. రాజీవ్ రెడ్డి, ఏపీపీ ఎన్. కృష్ణయ్య, హెచ్‌సీ పి. నరేందర్, పీసీలు వై. నాగేశ్, ఎన్. మల్లికార్జున్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరాల దర్యాప్తులో నాణ్యతను మరింత పెంచుతూ నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ సూచించారు. దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా తమ విలువైన వస్తువుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## విద్యార్థులకు చేయూత..అబ్బాపూర్ విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, సాక్స్ పంపిణీ

**ప్రజావాయిస్ – బోధన్ నియోజకవర్గం:** నవీపేట్ మండలం అబ్బాపూర్: విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో అబ్బాపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు గిరీష్ గార్మెంట్స్, సతీష్ వ్యాస్ పండిత్ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్స్ పంపిణీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ యూనిఫామ్స్ అందజేయడంతో పాటు 50 జతల సాక్స్‌లను కూడా ఉచితంగా అందించారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు పాఠశాల విద్యకు చేయూతనందించే ఇటువంటి దాతృత్వ కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ మనేధ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదం ఇంటి పైనే విద్యుత్ సర్వీస్ వైర్

**.పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**ప్రజా వాయిస్ మిరుదొడ్డి** సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మీరు దొడ్డిలో పదో వార్డులోని విద్యుత్ పోల్ పైనుంచి వచ్చిన సర్వీస్ వైరు ఇంకో ఇంటి పైన వచ్చే వైరు కోతుల బెడదతో ఇల్లు పైన సర్వీస్ వైరు తేలుతూ వస్తుంది దీంతో ఎప్పుడు సర్వీస్ వైరు తెగిపోతుందన్న భయంతో ఇంటి యజమానులు భయాందోళనలకు గురవుతున్నారు. ఆ విద్యుత్ స్తంభాల నుంచి వెళ్లే సర్వీస్ వైర్లు ఇంకో విద్యుత్ స్తంభం పెట్టి సర్వీస్ పక్క గృహాలకు వెళుతుంది అప్పుడు విద్యుత్ స్తంభం ఉన్న ఇంటికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటుందని ఎన్నిసార్లు చెప్పిన విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా వెళ్ళిపోతున్నారు. అడిగితే స్తంభం పెడతాము అంటూ మాట దాటేసుకుంటూ వెళ్తున్నారు. అసలే వర్షాకాలం జరగరానిది ఏదైనా జరుగుతే ఎవరి బాధ్యత అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి సర్వీస్ వైరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని పదో వార్డు ప్రజలు కోరుతున్నారు.








## వృద్ధాప్య, బీడీ కార్మికుల పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

**ఎడపల్లి ఎండీవోకు బీజేపీ నాయకుల వినతి**

**ప్రజావాయిస్ – బోధన్ నియోజకవర్గం:** ఎన్నికల హామీలను అమలు చేస్తూ అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎడపల్లి మండల అభివృద్ధి అధికారి (ఎండీవో)కు వినతి పత్రం అందజేశారు. ఎడపల్లి సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు అందక వృద్ధులు, బీడీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న పింఛన్లను మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, జిల్లా మీడియా ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయిరెడ్డి, కంజరి అభినవ్, బర్దిపూర్ విట్టల్, కట్కం శంకర్, అనిరుద్ గౌడ్, రాఘవేందర్, మార సాయి తదితరులు పాల్గొన్నారు.

## అల్లానా కంపెనీతో అల్లాడిపోతున్న జనం

- కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యం

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో అల్లానా కర్మాగారం నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల పలు గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని అల్గోల్ గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అల్లానా పశు వధశాల నుంచి వాయు, జలకాలుష్యం విపరీతంగా వెలువడుతోందని వాపో యారు. దీంతో సిద్దేశ్వర కాలనీ , అల్గోల్, రహమత్ నగర్, భరత్ నగర్, దిడ్డి, కొత్తూర్ తో పాటు జహీరాబాద్ పట్టణ ప్రజలు నానాఅవస్థలు పడుతు న్నారని అన్నారు.అంతేకాకుండా పరిశ్రమ నుంచి వస్తున్న వ్యర్థాల వల్ల గాలి, నీరు కలుషితమై శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజలు విపరీతమైన దగ్గు, కళ్లు మంట లతో ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలితో పాటు వైద్య, పర్యావరణ నిపు ణులు రంగంలోకి దిగి దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని డిమాండ్ చేశారు. మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి కోరారు..





## కొండమల్లేపల్లిలో మహిళ దారుణ హత్య

- నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి మృతి
- ఇంటి వెనుక నుంచి ప్రవేశించిన దుండగులు
- ఒంటరిగా ఉన్న సమయంలో ఘటన.
- భర్త ఫోన్‌కు స్పందించకపోవడంతో వెలుగులోకి
- హత్యపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.



**ప్రజా వాయిస్, కొండమల్లేపల్లి:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణంలోని జేబీ కాలనీలో మహిళ దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కల్లు రూపారెడ్డి (45) తన నివాసంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందింది.ఈ ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 11 రాత్రి రూపారెడ్డి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వెనుక నుంచి ప్రవేశించి ఆమెపై దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. ఆమె భర్త హైదరాబాద్‌లో ఉంటుండగా, కుమారుడు బీటెక్ చదువుతున్నట్లు సమాచారం.బుధవారం ఉదయం రూపారెడ్డికి భర్త ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. దీంతో ఇంట్లో అద్దెకు ఉంటున్న వారికి ఫోన్ చేసి వెళ్లి చూడాలని భర్త సూచించారు. వారు ఇంటికి వెళ్లి చూడగా రూపారెడ్డి హత్యకు గురై ఉండటాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై దర్యాప్తు చేపట్టారు. ఇంట్లోకి దుండగులు ఎలా ప్రవేశించారు, హత్యకు ముందు ఏం జరిగింది, ఎవరిపై అనుమానాలున్నాయనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- 8 మంది అరెస్ట్ , రూ.82,770 నగదు, పేక ముక్కలు స్వాధీనం.

**ప్రజావాయిస్/వికారాబాద్ జిల్లా బ్యూరో:** జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం నమ్మదగిన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి నిర్వహించింది.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై దాడి నిర్వహించాం. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.82,770 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నాం. పట్టుబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని తెలిపారు. జిల్లాలో పేకాట, జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా హెచ్చరించింది.పేకాటకు పాల్పడిన వారిపై కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

# సార్ మీ పిల్లలకైతే అలవాటు చేస్తారా! మీరు?




- పతి పదే కుటుంబాలకు మద్యం సరఫరా చేసేది తమరైన సారు!?
- కమిషనర్ కి కక్కుర్తి పడి అమాయక గిరి జనుల ఆరోగ్యాన్ని తాకట్టు పెడతారా!?
- ఎక్సైంజి అధికారులు జాడ ఎక్కడ అంటూ ప్రజానీకం మండిపాటు?
- ఈ మధ్యం మహమ్మారి పీడ వదిలించేది ఎవరి వల్ల కాదా!?
- అయ్యా జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ సార్ విధులు నిర్వహించరా! మీరు?
- లకలపల్లి అన్నపరెడ్డిపల్లి మహిళల గోస పట్టించుకోరా! తమరు?

**ప్రజా వాయిస్ అశ్వారావుపేట** ఏజెన్సీ ప్రాంతాలైన గిరిజన గ్రామాలకి మద్యం సిండికేట్ దళారి వ్యవస్థ తమ సొంత వాహనాల ద్వారా మద్యం సరఫరా చేసి నవ యువకులకు బానిసలుగా మార్చేందుకు సిండికేట్ వ్యవస్థ వ్యూహరచనాలు రచిస్తుందని ఇటువంటి విధానాలకి అమాయక మధ్యతరగతి కుటుంబాల బలవుతున్నాయని గిరిజన మహిళలు సైతం అధికార కుటుంబాల సభ్యులకు ఇటువంటి మద్యాన్ని అలవాటు చేసే విధానం కూడా ఉండాలని సిండికేట్ సభ్యుల పిల్లలు కూడా వీధి లంబడి తిరిగితే మా గొడు తెలుస్తుందని ఏజెన్సీ గిరిజనులు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఎక్సైంజి జిల్లా అధికారి ఎప్పుడు స్పందిస్తారో తెలియదని ఏసీ రూములకు తప్ప విధినిర్వాహనుల మరిచిపోయారని తీవ్రంగా విమర్శలు జరుగుతున్నాయి ములకలపల్లి అన్నపరెడ్డిపల్లి గిరిజనుల మహిళా గోస పట్టించుకునే నాధుడు లేదు అంటూ తీవ్రంగా ఖండిస్తున్నారు.

### నవ యువకులే టార్గెట్ గా మద్యం సరఫరా!

మండలాల్లోని గిరిజన గ్రామాలు లో ప్రతి పతి కుటుంబాలకు ఒక బెల్ట్ షాపును నిర్వహించడం గిరిజనులు చేసుకున్న పాత్రమే అని అమాయక గిరిజనుల కుటుంబాలలో మద్యం మహమ్మారి కార్చిచ్చు రేపుతోందని మద్యానికి బానిసైన యువకులు వాహనాలు యాక్సిడెంట్లు మనస్థాపనతో క్రిమిసమహారాజు మందులు వంటి వాటిని సేవిస్తున్నారని ఇటువంటి సిండికేట్ విధానాన్ని పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఎత్తివేయాలని గిరిజనల్ మహిళలు సైతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

### సిండికేట్ వ్యవస్థ దీనికి ప్రధాన సూత్రధారులు!?

ఏజెన్సీ ప్రాంతాల్లోని అమాయక గిరిజనుల పేరట లైసెన్సులు పొందేందుకు గిరిజనులను అడ్డం పెట్టుకొని దళారి వ్యవస్థ మద్యం టెండర్లను వినియోగించుకొని ప్రభుత్వ దుకాణాలను దక్కించుకొని అక్కడనుండి బెల్ట్ షాపులకు యదేచుగా సరఫరా చేస్తూ కోట్లు గడిస్తున్నారు ఇటువంటి విధానాల్లో సిండికేట్ విధానమే కీలక పాత్ర వహిస్తుంది.

### మచ్చుకైనా కానరాని ఎక్సైంజి శాఖ!?

నియోజకవర్గంలోని ములకలపల్లి చంద్రుగొండ వంటి ప్రాంతాలలో ఏజెన్సీ గ్రామాలు తక్కువగా ఉన్నప్పటికీ మండలానికి రెండు నుండి మూడు వరకు ప్రభుత్వం మద్యం షాపులను మంజూరు చేసిన సంఘ తెలిసింది ఇటువంటి షాపుల నుండి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ మచ్చుకైన కానరా అనే పరిస్థితి ఏర్పడింది దీనికి కారణం సిండికేట్ వ్యవస్థాపకులు ఇచ్చే కాసులు మరియు కానుకలు తోపాటు బహుమతులు కోసం కక్కుర్తి పడి ఇటువంటి విధానానికి వారే సహకరిస్తూ దాడులు నిర్వహించాల్సిన అవసరం లేకుండా కార్యాలయానికే పరిమితమై ఏసీ గదులలోని కాలం వెళ్ళవచ్చు జీతాలు గడిస్తున్నారని వేల సంఖ్యలో అమాయక కుటుంబాల రోడ్డును పడుతున్న కనీసం మాకెందుకులే అంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు తప్ప కట్టడం చేసే మార్గదర్శకాలు మాత్రం అమలు చేయరని ఇటువంటి విధానాన్ని అరికట్టాలని సంఘాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి.





### బొగ్గు మంటున్న పేద గిరిజన కుటుంబాలు!

మద్యం మహమ్మారి పచ్చని సంసారాలల్లో చిచ్చులు పెడుతుందని అధికార యంత్రాంగం సైతం ప్రోత్సహిస్తుందని 1/70 యాక్ట్ నిబంధన ప్రకారం మద్యం షాపులు నిర్వహించాల్సి వస్తే ప్రభుత్వం నిబంధన ప్రకారం నిర్వహించాలి తప్ప వెచ్చడివిడిగా నిర్వహించడం వీసా చట్టానికి పూర్తిగా విరోధమని ఈ మధ్యనికి నవ యువకులు బలి అవటంతో నిరుపేద గిరిజన కుటుంబాలలో పుత్రుడు దుఃఖం మిగులుతుంది తప్ప సంతోష గడియలు ఉండటం లేదని ఇప్పటికైనా ఎక్సేంజ్ శాఖ సూపర్నెంట్ స్పందించి అన్నపరెడ్డిపల్లి ములకలపల్లి వంటి మండలాలలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి వాటిని నిర్మూలించే విధంగా కార్యచరణ రూపకల్పన చేయాలని మహిళా గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# సర్పంచ్‌కు సమాచారం లేకుండానే అనుమతులా..?

- గ్రామపంచాయతీలో ఈఓ తీరుపై సర్పంచ్ ఆరోపణ
- లేఅవుట్ లేకుండానే 21 ప్లాట్లకు అనుమతులిచ్చారా?
- ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు.. రుసుముల వసూళ్లపైనా సర్పంచ్ ఫిర్యాదు
- నిబంధనల ప్రకారమే అనుమతులా?
- పూర్తిస్థాయి విచారణకు డిమాండ్




**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:** పెద్ద శంకరంపేట గ్రామ పంచాయతీలో అనుమతులు, ఇంటి నంబర్ల కేటాయింపు, రుసుముల వసూళ్లు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ ప్రశ్నలు లేవనెత్తారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న కొన్ని వ్యవహారాలపై తనకు పూర్తి సమాచారం లేకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారా? అనే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఈఓ రాజు తీరుపై సర్పంచ్ వివరణ కోరుతున్నట్లు తెలుస్తోంది.

### 21 ప్లాట్ల అనుమతులపై సర్పంచ్ ప్రశ్నలు

లేఅవుట్‌కు సంబంధించిన పూర్తి అనుమతులు లేకుండానే 21 ప్లాట్లకు అనుమతులు మంజూరు చేశారంటూ సర్పంచ్ వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. జూలై 16న అనుమతులు ఇచ్చినట్లు పేర్కొంటూ సంబంధిత వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. లేఅవుట్ అనుమతులు, పంచాయతీ నిబంధనలు పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేశారా? అన్నది స్పష్టం చేయాలని సర్పంచ్ కోరుతున్నట్లు తెలుస్తోంది.

### ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు ఎలా..?

ఇళ్ల నిర్మాణాలు లేని ఖాళీ స్థలాలకు సైతం ఇంటి నంబర్లు కేటాయించినట్లు సర్పంచ్ వర్గం పేర్కొంటోంది. ఇంటి నంబర్ల కేటాయింపులో అమలులో ఉన్న నిబంధనలు పాటించారా? సంబంధిత రికార్డులు ఏం చెబుతున్నాయి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని పేర్కొంటున్నారు.రుసుముల కంటే అధిక వసూళ్లపైనా ఫిర్యాదుసర్వే నంబర్ 114కు సంబంధించిన వ్యవహారంలో గ్రామ పంచాయతీ రశీదులో పేర్కొన్న మొత్తానికి భిన్నంగా అధికంగా వసూలు చేశారంటూ రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వాస్తవంగా ఎంత రుసుము చెల్లించాలి? ఎంత వసూలు చేశారు? అన్నది పంచాయతీ రికార్డులు, రశీదులను పరిశీలిస్తే స్పష్టమవుతుందని సర్పంచ్ పేర్కొంటున్నట్లు తెలుస్తోంది.

### చెక్కులు, పత్రాలపై సంతకాల విషయంలోనూ ప్రశ్నలు

గ్రామపంచాయతీకి సంబంధించిన చెక్కులపై సంతకాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ వర్గం ఆరోపిస్తోంది. అలాగే కొన్ని పత్రాలపై సంతకాలు చేసిన అనంతరం వాటిని తిరిగి సంతకం చేసి ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని పేర్కొంటున్నట్లు సమాచారం. దీంతో పంచాయతీ పరిపాలనలో సమన్వయం, విధి విధానాలపై చర్చ జరుగుతోంది.ఉన్నతాధికారుల దృష్టికి అంశాలుఈ వ్యవహారాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ తెలిపారు. అనుమతుల మంజూరు, ఇంటి నంబర్ల కేటాయింపు, రుసుముల వసూళ్లు, చెక్కులు, పత్రాలపై సంతకాల అంశాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరుతున్నట్లు సమాచారం.



### విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..

ఈఓ రాజు నిబంధనల ప్రకారమే వ్యవహరించారా? సర్పంచ్‌కు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉన్న అంశాల్లో సరైన ప్రక్రియ పాటించారా? 21 ప్లాట్లకు అనుమతుల సమయంలో సంబంధిత నిబంధనలు, పత్రాలు పరిశీలించారా? ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్ల కేటాయింపు ఏ నిబంధనల ప్రకారం జరిగింది? అన్న ప్రశ్నలకు అధికారుల రికార్డుల పరిశీలనతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సర్పంచ్ లేవనెత్తిన ప్రశ్నలపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని స్థానికులు కోరుతున్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించాలి!

- స్వాతంత్ర్య సంబరాలకు సింగరేణి సన్నద్ధం
- సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు వి. రమాకృష్ణయ్య

**ప్రజా వాయిస్, ఇల్లందు:** దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటిచెప్పే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇల్లందు ఏరియాలో ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు వి. రమాకృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు సింగరేణి సెంట్రల్ ఫంక్షన్‌ను జీకేసీఈఆర్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా సింగరేణి హైస్కూల్ విద్యార్థులు, సేవాసమితి సభ్యులు, ట్రైనర్లు దేశభక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించాలని ఆమె కోరారు. విద్యార్థులు, ఉద్యోగులు, సేవాసమితి సభ్యులు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, సేవాసమితి కార్యదర్శి సులక్షణ, సేవాసమితి సభ్యులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల దారుణ హత్య

- మట్టిలో పూడ్చిపెట్టిన మృతదేహాలు వెలికితీత
- నాటు కూలీల సమాచారంతో వెలుగులోకి ఘటన

**మోతె,ప్రజా వాయిస్:** మోతె మండలంలో భార్యాభర్తల దారుణ హత్య కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు వారిని హత్య చేసి మృతదేహాలను మట్టిలో పూడ్చిపెట్టిన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాటు వేసేందుకు వెళ్లిన కూలీలు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను వెలికితీశారు.మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో మృతదేహాలు పూడ్చి ఉన్నట్లు సమాచారం అందడంతో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, మోతె ఎస్ఐ లచ్చిరెడ్డి, తహసీల్దార్ ఎం.వెంకన్న ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం మట్టిలో పూడ్చిన మృతదేహాలను బయటకు తీశారు.మృతులను మోతె మండలం బిక్య తండాకు చెందిన హలావత్ నాగులు (53), హలావత్ బుబా (46)గా పోలీసులు గుర్తించారు. వీరిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాలను పూడ్చినట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.





# ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులకు విరుద్ధంగా సితార బార్

- అధిక సంపాదనే లక్ష్యం..
- నిబంధనలకు తూట్లు.
- తూతూమంత్రంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు
- బార్ యాజమాన్యాలపై ఆధారాలతో ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త పబ్బతి సంతోష్ కుమార్

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఎక్సైజ్ పాలసీ, శాఖ నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా జహీరాబాద్ పట్టణంలోని కొన్ని బార్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సితార బార్ అండ్ రెస్టారెంట్ కు సంబంధించి నిబంధనల ఉల్లంఘన జరుగుతోందంటూ సామాజిక కార్యకర్త పబ్బతి సంతోష్ కుమార్ ఎక్సైజ్ శాఖ అధికారులకు బుధవారం ఆధారాలతో ఫిర్యాదు చేశారు.బార్‌లకు కేటాయించిన మద్యం స్టాక్‌ను నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాలకు తరలించడం, అనధికారిక విక్రయ కేంద్రాలకు మద్యం చేరడం వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. ఈ వ్యవహారానికి సంబంధించి తమ వద్ద ఉన్న ఆధారాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు .


### పత్రికల్లో వార్తలు వస్తేనే తనిఖీలేనా?

బార్‌లలో నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎక్సైజ్ అధికారులు సమగ్రంగా, పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సంతోష్ కుమార్ పేర్కొన్నారు. అయితే కొన్ని సందర్భాల్లో పత్రికల్లో వార్తలు ప్రచురితమైన తర్వాత మాత్రమే హడావుడిగా తనిఖీలు నిర్వహించి, ఆ తర్వాత విషయాన్ని వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయని ఈ అంశంపై స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదని సంతోష్ కుమార్ తెలిపారు.



### "ప్రభుత్వ ఆదాయం కంటే నిబంధనలు ముఖ్యం"

సామాజిక కార్యకర్త పబ్బతి సంతోష్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రూపొందించింది అంటే దాని వెనుక ప్రజా ప్రయోజనం, ప్రభుత్వ ఆదాయం, అక్రమ మద్యం నియంత్రణ వంటి అనేక అంశాలు ఉంటాయి. లైసెన్స్ పొందిన ప్రతి బార్ యాజమాన్యం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ఆధారాలు బయటకు వస్తే అధికారులు వాటిని నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా విచారణ జరపాలని, అంతేకాకుండా ఒక బార్‌కు సంబంధించిన మద్యం బాటిల్ అనధికారిక విక్రయ కేంద్రంలో కనిపించడం సాధారణ విషయం కాదు, ఆ బాటిల్ అక్కడికి ఎలా చేరింది ఎవరు సరఫరా చేశారు. బార్ స్టాక్ రికార్డుల్లో ఏముంది అనే విషయాలను అధికారులు శాస్త్రీయంగా, రికార్డుల ఆధారంగా తేల్చాలని, ఈ వ్యవహారంపై స్థానిక అధికారులతో పాటు ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు.అవసరమైతే ఈ ఫిర్యాదును రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తానని ఆయన తెలిపారు. కావున వెంటనే జహీరాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సితార బార్‌పై విచారణ చేసి, నిబంధనల ఉల్లంఘన ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సంతోష్ కుమార్ తెలిపారు..


To
The Circle Inspector,
Prohibition & Excise Department,
Zaheerabad Circle,
Sangareddy District, Telangana.

Subject: Complaint regarding suspected diversion/misuse of bar liquor stock, ... supply to belt shops, and violation of Prohibition & Excise rules by M/s. Sitara Restaurant & Bar, ... Request for immediate enforcement inquiry and legal action.

Respected Sir,

I, Pabbathi Santosh Kumar, S/o. P. Venkatasham, resident of ... submit this complaint requesting immediate investigation into the suspected misuse and ... liquor stock from licensed bars in Zaheerabad.

... the course of our observation, a liquor bottle was found at a belt shop. ... the bottle were checked, and the bottle was found to be associated with M/s. Sitara ... Zaheerabad.

... the Department to specifically investigate the following:

... is taking place.

Received
PSEC 12-08-26

## పాఠశాలకు ఆట పరికరాల సాయం

- రూ.53 వేల పరికరాలు అందజేసిన దాతలు



**ప్రజా వాయిస్, కథలాపూర్** మండల పరిధిలోని తాండ్రియాల్ ఎంపీపీఎస్ (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల) విద్యార్థుల కోసం రూ. 53 వేల విలువైన ఆట పరికరాలను విరాళంగా అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు గుండు విజయ్ కుమార్ తన మిత్రులు ఆకుల శ్రీనివాస్ (ఎక్సైజ్ సీఐ),పింగిలి శ్రీనివాస్ రెడ్డి (ఎన్నారై, ఆస్ట్రేలియా), గుండు నీరజ (ఎన్నారై, సింగపూర్), పోతుగంటి తిరుపతిలతో కలిసి ఈ వితరణ చేశారు. విద్యార్థుల ఉల్లాసం కోసం స్వింగ్స్, హాఫ్-మూన్ లాడర్, స్లైడర్, డక్ స్వింగ్ వంటి పరికరాలను పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రవికుమార్, హైస్కూల్ హెచ్‌ఎం స్వామి దుమాల, సర్పంచ్ జంగ శివాని రంజిత్, ఉప సర్పంచ్ అల్లూరి జనార్ధన్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ సుమిత పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిన విజయ్ కుమార్ బృందానికి గ్రామస్తులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## చర్లలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- తాలిపేరు ప్రాజెక్టు పరిశీలించి అధికారులకు పలు సూచనలు
- నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలి
- ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, వసతులపై ఆకస్మిక తనిఖీ
- విద్యార్థుల విద్య, ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజా వాయిస్/చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు తాలిపేరు ప్రాజెక్టును,ఏకలవ్య మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులోని ప్రస్తుత నీటిమట్టం, నీటి ప్రవాహం, నీటి విడుదల, ప్రాజెక్టు నిర్వహణ, సిబ్బంది తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 73.80 మీటర్ల నీటిమట్టం ఉందని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు అని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి ప్రాజెక్టుకు నీటి ప్రవాహం వస్తుందని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నీటి ప్రవాహం తక్కువగా ఉందని తెలిపారు. ప్రస్తుతం నీటి ప్రవాహం స్థిరంగా లేకుండా పెరుగుతూ, తగ్గుతూ కొనసాగుతోందని, బుధవారం సుమారు 2,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని, రానున్న రోజుల్లో ఇది మరింత తగ్గే అవకాశం ఉందని ప్రస్తుతం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని తాలిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, గేట్ ఆపరేటర్లు, పంప్ ఆపరేటర్లను శాశ్వత ప్రాతిపదికన కేటాయించాలని అధికారులు కలెక్టర్‌ను కోరారు అనంతరం ప్రాజెక్టు కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ప్రాజెక్టులోని గేట్ల నిర్వహణ, నీటి ప్రవాహం, నీటిమట్టం తదితర అంశాలను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చర్లలోని ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని, విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన, అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, వసతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా, భోజనం నాణ్యత, రుచి, పరిమాణం ఎలా ఉందనే విషయాలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పాఠశాల ఆవరణలోని హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అక్కడ అందుబాటులో ఉన్న మందులు, మందుల నిల్వ, విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలు, నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులను ఏ విధంగా గుర్తించి చికిత్స అందిస్తున్నారనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు అనంతరం విద్యార్థుల హాజరు రిజిస్టర్‌తో పాటు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి వివరాలను సరిచూశారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్, ఇరిగేషన్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి మంత్రి శ్రీధర్ బాబుకు జువ్వాడి వినతి

ప్రజా వాయిస్, కోరుట్ల:ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మంత్రి శ్రీధర్ బాబును కోరారు. బుధవారం గాంధీభవన్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీ మూతపడటంతో రైతులు తమ పంటను కామారెడ్డికి తరలించాల్సి వస్తోందని, దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి నష్టపోతున్నారని వివరించారు. రైతులకు టన్నుకు రూ.400 రవాణా ఛార్జీలు చెల్లించాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికితీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నందయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం సింగరేణి బాధితుల నిరవధిక దీక్ష

- కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుట ఆందోళన
- మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసులు పరిష్కరించాలని డిమాండ్
- ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చే వరకు దీక్ష కొనసాగిస్తామన్న బాధితులు
- కమిటీల పేరుతో కాలయాపన వద్దంటూ యాజమాన్యానికి విజ్ఞప్తి
- వృద్ధాప్య, అనారోగ్య సమస్యలతోనూ దీక్షలో పాల్గొన్న తల్లిదండ్రులు

**ప్రజా వాయిస్,కొత్తగూడెం**,సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బాధితులు నిరవధిక నిరసన దీక్షకు దిగారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్‌ఆఫీస్ ఎదుట పదకొండు ఏరియా కోల్‌బెల్ట్ ప్రాంతాలకు చెందిన బాధితులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నామని, తమ కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు కమిటీలు వేస్తామని హామీలు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇకపై కమిటీల పేరుతో జాప్యం చేయకుండా తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు జారీ చేసి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల సంఘం అధ్యక్షుడు లక్కా శ్రావణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కల్పించే వరకు దీక్ష విరమించేది లేదని బాధితులు స్పష్టం చేశారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. దీక్షలో లక్కా శ్రావణ్ గౌడ్, అంబటి రాజశేఖర్, భాగ్యలక్ష్మి , కొమరమ్మ, హరిష్ యాదవ్, ఓం ప్రకాష్, తోట్ల విజయ్, సాయికిరణ్, రామెండ్ల సందీప్, పిట్టల అనిల్ కుమార్, చింత పెంటయ్య, పాయం సూరయ్య, సదానందం, సైదిలు, అజ్మీరా నరేష్, అడ్డంకి రంజిత్, సక్రూ, అశోక్, అన్వేష్, డీజ్ బాబూ తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ ఉచ్చుకు ఫారెస్ట్ అధికారి బలి!!

- నకిరేపేట సమీపంలో విషాద ఘటన
- వేటగాళ్ల కోసం గాలిస్తుండగా విద్యుదాఘాతం
- చెరువు సింగారం వెస్ట్ బీట్ ఎఫ్ బీఓ బానోతు నవీన్ మృతి
- ముగ్గురిపై పోలీసులకు ఫారెస్ట్ అధికారుల ఫిర్యాదు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**ప్రజా వాయిస్ బూర్గంపాడు** బూర్గంపాడు మండలం నకిరేపేట గ్రామ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. అడవి జంతువులను వేటాడేందుకు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి ఫారెస్ట్ బీట్ అధికారి (ఎఫ్‌బీఓ) బానోతు నవీన్ మృతి చెందినట్లు సమాచారం. చెరువు సింగారం వెస్ట్ బీట్‌లో విధులు నిర్వహిస్తున్న నవీన్ అక్రమ వేటకు సంబంధించిన సమాచారంతో సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.నకిరేపేట పరిధిలో కొంతమంది వ్యక్తులు అడవి జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారన్న సమాచారం అందడంతో డీఆర్వో కురుసం అనార్కలి ఆధ్వర్యంలో ఎఫ్‌బీఓ బానోతు నవీన్, సిబ్బంది రాత్రి సమయంలో అక్కడికి వెళ్లారు. వేటగాళ్ల కోసం పరిసర ప్రాంతాల్లో గాలిస్తుండగా అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు నవీన్ తగలడంతో ఆయన తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యారు.వెంటనే 108 వాహనంలో నవీన్‌ను భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణలో భాగంగా అక్రమ వేటను అడ్డుకునేందుకు వెళ్లిన అటవీశాఖ ఉద్యోగి ప్రాణాలు కోల్పోవడం అటవీశాఖ వర్గాల్లో విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై డీఆర్వో అనార్కలి బుధవారం ఉదయం బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అడవి జంతువులను చంపేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి నవీన్ మృతికి కారణమయ్యారని ఆరోపిస్తూ, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా,ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. విద్యుత్ ఉచ్చును ఎవరు ఏర్పాటు చేశారు? ఎక్కడి నుంచి విద్యుత్ సరఫరా తీసుకున్నారు? ఘటనలో మరెవరైనా ఉన్నారా? అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు.అడవి జంతువుల వేట కోసం విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేయడం వల్ల వన్యప్రాణులతో పాటు మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నవీన్ మృతికి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, అటవీ ప్రాంతాల్లో అక్రమ విద్యుత్ ఉచ్చులపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## సేవ దృక్పథంతో బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా వాయిస్/రాయపర్తి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందినకుక్కల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ లోని ఏకాశీ ల హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సందర్బంగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి డిశ్చార్జ్ బిల్లులో డిస్కౌంట్ ఇప్పించిన. ఎస్ ఆర్ ఆర్ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి ముదిరాజ్ సంఘం సర్పంచ్ బాధ అశోక్ పార్టీ ముఖ్య నాయకులు కనుకుట్ల యాకయ్య, బాధ సుధాకర్, పాల్గొన్నారు.





## మూగజీవాల స్థలంపై 'స్త్రీశక్తి' వివాదం

- 80 ఏళ్లుగా బందెల దొడ్డి.. ఇప్పుడు భవనానికి తీర్మానం
- స్థలం మార్చాల్సిందేనంటున్న గ్రామస్తులు
- లేదంటే నిరాహార దీక్షకు సిద్ధం

**ప్రజా వాయిస్,అనంతగిరి:** మూగజీవాలకు కేటాయించిన స్థలం ఇప్పుడు నిర్మాణ వివాదానికి కేంద్రంగా మారింది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం మొగలాయికోట గ్రామంలో సుమారు 80 ఏళ్లుగా పశువులు, గొర్రెలు, మేకలు తదితర మూగజీవాలకు ఆశ్రయంగా ఉన్న బందెల దొడ్డి స్థలంలో స్త్రీశక్తి భవనం నిర్మించేందుకు పంచాయతీ తీర్మానం చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. స్థలాన్ని ఇతర అవసరాలకు వినియోగించవద్దంటూ గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన గాయం వెంకట్‌రెడ్డి మూగజీవాల కోసం ఈ స్థలాన్ని దానంగా ఇచ్చారని ఆయన కుమారుడు గాయం అప్పిరెడ్డి తెలిపారు. దాత ఉద్దేశానికి విరుద్ధంగా అక్కడ ఇతర నిర్మాణాలు చేపట్టడం సరికాదన్నారు. పశువుల కోసం గ్రామస్తులు ఏర్పాటు చేసిన స్టాండ్‌ను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల గ్రామానికి చెందిన ఆంబోతు మృతి చెందగా ఇదే స్థలంలో ఖననం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దానం చేసిన స్థలం దాత ఉద్దేశానికే తమ తండ్రి మూగజీవాల కోసం దానం చేసిన స్థలాన్ని అదే అవసరానికి వినియోగించాలని అప్పిరెడ్డి కోరారు. దాతల మనోభావాలను దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్‌లో ప్రభుత్వ అవసరాలకు స్థలాలు ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారని అన్నారు. బందెల దొడ్డి స్థలంలో ఇతర నిర్మాణాలు చేపడితే అడ్డుకుంటామని, అవసరమైతే కుటుంబ సభ్యులతో కలిసి నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.ఈ మేరకు గ్రామస్తులు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ సుష్మ, పంచాయతీరాజ్ ఏఈ, డీఈలకు సోషల్ మీడియా ద్వారా విషయం తెలియజేసినట్లు తెలిపారు.స్థలం లేకే తీర్మానం చేశాంగ్రామానికి చెందిన వెంకటరెడ్డి స్థలాన్ని గ్రామపంచాయతీకి దానం చేసిన విషయం వాస్తవమేనని అయితే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో స్థలం కొరత ఉన్నందున ప్రస్తుతం వినియోగంలో లేని బందెల దొడ్డి స్థలాన్ని స్త్రీశక్తి భవనం కోసం వినియోగించేందుకు తీర్మానం చేసినట్లు స్పష్టం చేశారు.ఇన్‌చార్జి ఎంపీడీవో సుష్మ

### స్థలం లేకే తీర్మానం చేశాం

గ్రామానికి చెందిన వెంకటరెడ్డి స్థలాన్ని గ్రామపంచాయతీకి దానం చేసిన విషయం వాస్తవమేనని అయితే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో స్థలం కొరత ఉన్నందున ప్రస్తుతం వినియోగంలో లేని బందెల దొడ్డి స్థలాన్ని స్త్రీశక్తి భవనం కోసం వినియోగించేందుకు తీర్మానం చేసినట్లు స్పష్టం చేశారు.ఇన్‌చార్జి ఎంపీడీవో సుష్మ

## సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సీఎం రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కోసం పోరాడుదాం

- అసంఘటిత కార్మికులందరూ హక్కుల కోసం ఒకటవ్వాలి.
- ఎస్ఐపీఎస్ అధ్యక్షులు మేదరి దేవవరం

**ప్రజా వాయిస్, లక్షెట్టిపేట :** మంచిర్యాల జిల్లా లక్షేట్ పేటలో మన బ్రతుకు బరోసా కీ మనమే చైతన్యమయి, హక్కుల కోసం నిలబడాలని, మన సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాటం చేయాలని ఎస్ఐపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేదరి దేవవరం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



సమాజంలో సేవ చేస్తూ, కుటుంబాలను పోషించుకుంటూ, వివిధ రంగాలలో పనులు చేస్తున్న మనకు, శ్రమకు తగిన వేతనాలు లేక, పనికి భద్రత లేకపోవడం ప్రభుత్వాల వైఫల్యమన్నారు. నిత్యం పొట్టతిప్పలకు అనేక పాట్లు పడుతూ జీవిస్తున్నా మనకు సంక్షేమం విషయంలో పాలకులు ఏనాడు ఆలోచించ లేదన్నారు. శ్రమ జీవులందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీవన భృతి 2000 రూపాయలు ఇవ్వాలని కోరారు. రంగాల వారిగా సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. బీమా సౌకర్యం కల్పించి శ్రమ జీవులందరిని సమగ్రంగా సర్వే చేసి ఆదుకోవడానికి కమిషన్ వేయాలన్నారు. స్థానిక సంస్థల కోఆప్షన్ సభ్యులుగా చట్టసభలలో ఎమ్మెల్సీలుగా శ్రమజీవుల ప్రతినిధులకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంతపురి మధుకర్, కేతిరెడ్డి రమణారెడ్డి, పెరిక రాజేష్, ఏంబడి లింగన్న, కంది సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## చదువు సరిగా సాగడం లేదంటూ విద్యార్థుల ఆందోళన

- విద్యార్థులకు విద్యాబోధన నిల్లు, ఉపాధ్యాయులకు జీతాలు ఫుల్లు



**ప్రజా వాయిస్ తొర్రూర్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం చర్లపాలెం జడ్పీహెచ్ఎస్ లో గణిత బోధన సరిగా లేదంటూ విద్యార్థులు తరగతులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. గణిత ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి సక్రమంగా బోధించడం లేదని విద్యార్థులు ఆరోపించారు. గణితంలో సరైన బోధన అందక తమ చదువుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళనకు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సమస్యను పరిష్కరించి గణిత బోధన సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యాబోధన చేయడంలో కొంతమంది ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతినెలా కచ్చితంగా వారు జీతాలు తీసుకుంటూ... విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడంలో విఫలమవుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు.
ఈ విషయంపై ఎం ఈ ఓ మహంకాళి బుచ్చయ్య మాట్లాడుతూ.. చర్లపాలెం జడ్పీహెచ్ఎస్ లో గణిత బోధనకు సంబంధించి గత మూడు నాలుగు సంవత్సరాలుగా సమస్య కొనసాగుతోందని తెలిపారు. గతంలో డిప్యూటేషన్‌పై మరో పాఠశాల ఉపాధ్యాయుడితో గణిత తరగతులు నిర్వహించినట్లు చెప్పారు.
ఈ అంశంపై గతంలోనే డీఈవో కు నివేదిక సమర్పించామని, సదరు గణిత ఉపాధ్యాయుడికి గతంలోనే షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంఇఓ వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

- జాతీయ జెండాలతో దేశభక్తిని చాటిన విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు




**ప్రజావాయిస్/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ నవోదయ స్కూల్ నుంచి చైతన్య స్కూల్ మీదుగా జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వరకు హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు రెండు వేల మంది విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది.
ఈ కార్యక్రమానికి ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నద గౌడ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, నందం దివాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో విగ్నేష్ చారి, వాసు, సుధ, భరత్ సింహారెడ్డి, సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు సతీష్ గౌడ్, విద్యాసాగర్, రమేష్, రవి యాదవ్, రమేష్ యాదవ్, రంగ శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, నాగరాజు యాదవ్, కుమార్ యాదవ్, మార్చాల శ్రీనివాస్, వసుంధర, రేణుక, తేజస్విని, సబిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్ధగిరి క్షేత్ర సహాయ కార్యదర్శిగా బచ్చు సతీష్... ఘనంగా సన్మానించిన వాసవి క్లబ్....

**ప్రజా వాయిస్/ నల్గొండ క్రైమ్:** శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం, అర్ధగిరి క్షేత్రం (మల్లెగట్టు, కొండమల్లేపల్లి) శాశ్వత ట్రస్ట్ మెంబర్ మరియు సహాయ కార్యదర్శిగా బచ్చు సతీష్ గా నియమితులయ్యారు. ఆధ్యాత్మిక సేవలో ఆయనకున్న అంకితభావాన్ని గుర్తిస్తూ ఆలయ కమిటీ ఈ బాధ్యతలు అప్పగించింది.బచ్చు సతీష్ నియామకాన్ని పురస్కరించుకుని ఆయనను అభినందిస్తూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండూరు శోభన్ బాబు ఆధ్వర్యంలో హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కేశ శేఖర్ ఈ వేడుక అత్యంత ఉత్సాహంగా జరిగింది. వేదికపై బచ్చు సతీష్ ని శాలువాతో సత్కరించి సన్మానించారు.బచ్చు సతీష్ కి ఈ అరుదైన అవకాశం దక్కడం ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి ఆయన మరింత విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండూరు శోభన్ బాబు, రీజియన్ చైర్మన్ గండె మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, అనుముల మండలం ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకన్న, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రాల పేరుతో వసూళ్ల దందా..?

- రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు
- రూ.50–60 వేల వరకు డిమాండ్ చేస్తున్నారంటు బహిరంగ ఆరోపణలు




**ప్రజావాయిస్, రాజేంద్రనగర్:** ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియపై రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంపై వస్తున్న ఆరోపణలు రెవెన్యూ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.రిజర్వేషన్ లో కానీ,లేదా ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారికి కుల దృవీకరణ పత్రం ప్రమాణికం అని తెలిసిన విషయమే. అయితే ప్రభుత్వ ఉద్యోగులుగా తమ తమ కార్యాలయాల్లో కుల దృవీకరణ పత్రం సమర్పించాలంటే అది ఎస్సీ కులానికి సంబంధించిన పత్రం అయి ఉండాలి. అయితే ఇక్కడే ఉంది పెద్ద ట్విస్ట్.రాజేంద్రనగర్, బుద్వేల్,ప్రాంతాలకు చెందిన పలువురు క్రైస్తవ మతంలోకి మారిన వారు రెవిన్యూ అధికారులను ప్రసన్నం చేసుకొని అడ్డదారిలో ఒక్కో కులదృవీకరణ పత్రానికి సుమారు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.మధ్య వర్తుల ప్రమేయంతోనే కొన్ని దరఖాస్తులు వేగంగా కదులుతున్నాయని, డబ్బులు చెల్లించని వారి ఫైళ్లు మాత్రం సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంటున్నాయని ఫిర్యాదుదారులు వాపోతున్నారు.కుల ధ్రువీకరణ పత్రంలో పెద్ద మొత్తంలో డబ్బులు మారుతున్నాయని,దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అడ్డగోలుగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న అధికారులపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### 'మధ్యవర్తులు'ఎవరు..? ఎవరి అండతో.?

కుల ధ్రువీకరణ పత్రాల జారీ పూర్తిగా నిబంధనల ప్రకారం జరగాల్సి ఉండగా, మధ్యవర్తుల ప్రమేయంపై ఆరోపణలు రావడం అధికార వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణమవుతోంది. దరఖాస్తుదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నది ఎవరు.? మధ్యవర్తులు ఎవరితో సంబంధాలు కొనసాగిస్తున్నారు.? డబ్బులు చెల్లించిన ఫైళ్లు నిజంగానే ప్రాధాన్యంగా కదులుతున్నాయా.? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ఆరోపణలు నిజమైతే ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాల జారీ వ్యవస్థపైనే మచ్చ పడే అవకాశం ఉండటంతో జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.విజిలెన్స్, ఏసీబీ ద్వారా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఆరోపణలపై రాజేంద్రనగర్ ఆర్డీవో స్పందిస్తూ,కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలు,చట్టపరమైన మార్గదర్శకాల ప్రకారమే జరుగుతుందని తెలిపారు.
క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్లాట్ల దందాకు బ్రేక్ - అక్రమ లేఅవుట్ క్లోజ్.!

- బుద్వేల్‌లో 4 ఎకరాల లేఅవుట్‌పై జీహెచ్ఎంసీ యాక్షన్
- జేసీబీ సహాయంతో రోడ్లు, డ్రైనేజీ తొలగింపు
- అనుమతుల్లేని లేఅవుట్ పై ఉక్కుపాదం
- నిబంధనలకు పాతరవేస్తూ అక్రమాలకు తేరలేపితే ఉపేక్షించేది లేదు
- టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ హెచ్చరిక





**ప్రజావాయిస్, రాజేంద్రనగర్:** అనుమతులు లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు తెరలేపుతున్న ఓ రియల్టర్లకు జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం గట్టి షాక్ ఇచ్చింది.సర్కిల్ బుద్వేల్ గ్రీన్‌సిటీ కాలనీలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినట్లు గుర్తించిన భారీ లేఅవుట్‌పై అధికారులు ఆకస్మికంగా చర్యలు చేపట్టారు.బుద్వేల్ గ్రీన్‌సిటీ కాలనీలోని సర్వే నంబర్లు 521,522,523, 524లో సుమారు 3.5 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధి చేస్తున్నారన్న ఫిర్యాదులు టౌన్‌ప్లానింగ్ అధికారులకు అందాయి. అనుమతులకు సంబంధించిన వివరాలను పరిశీలించిన అధికారులు. లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థను జేసీబీ సహాయంతో తొలగించారు. దీంతో అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయాలకు సిద్ధమవుతున్న వారిపై గట్టి చర్యలు తీసుకున్నారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించడమే కాకుండా నేరుగా క్షేత్రస్థాయికి చేరుకుని చర్యలు చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.లేఅవుట్ పేరుతో రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేసి అనంతరం ప్లాట్ల విక్రయాలు చేపట్టే విధానానికి చెక్ పెట్టేలా అధికారులు వ్యవహరించారు.గతంలో మణికొండ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనులు నిర్వర్తించిన సంతోష్ సింగ్ తనకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో సుదీర్ఘకాలంగా సెలవులో ఉన్నారు.

### రీ-ఎంట్రీతోనే దూకుడు

ఇటీవల రాజేంద్రనగర్ సర్కిల్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ సింగ్ అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు. విధుల్లో చేరిన కొద్దిరోజుల్లోనే అక్రమ లేఅవుట్‌పై చర్యలు చేపట్టడం ద్వారా టౌన్‌ప్లానింగ్ విభాగం ఇకపై కఠినంగా వ్యవహరించనుందన్న సంకేతాలు ఇచ్చారు.అక్రమ లేఅవుట్లతో పాటు అనుమతులకు విరుద్ధంగా చేపట్టే సెల్లార్ తవ్వకాలు, అదనపు నిర్మాణాలపై కూడా నిఘా కొనసాగుతుందని టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు, లేఅవుట్ అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.
నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించడంతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అక్రమ వెంచర్లు, అనధికార నిర్మాణదారుల గుండెల్లో గుబులు మొదలైంది.

# నిర్లక్ష్యంగా వ్యవరించిన వైద్యులపై చర్యలకు డిమాండ్

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన
- రంగంలోకి దిగిన పోలీసులు
- మూడు రోజుల్లో నర్సేు తప్ప డాక్టర్ ఒక్కరు రాలే..



**ప్రజా వాయిస్, సంగారెడ్డి :** గత మూడు రోజుల క్రితం ఉమ్మడి పులికల్ మండల పరిధిలోని బొమ్మల గుడెం గ్రామానికి చెందిన మహిళ ప్రసవం కోసం గత మూడు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో చేరారు. మూడు రోజులుగా స్థానిక వైద్య సిబ్బంది వివిధ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగానే ఉందని చెప్పి చనిపోయే వరకు ఆమె పరిస్థితి గురించి బంధువులకు చెప్పకపోవడం పై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యం పై ఆగ్రహించి బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని బొమ్మ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన అనిత అనే మహిళ ప్రసవం కోసం గత మూడు రోజుల క్రితం జిల్లా ఆస్పత్రిలో చేరారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్పత్రిలో మూడు రోజులుగా వైద్య పరిసర నిర్వహించిన సిబ్బంది ఇలాంటి సిజరిన్ అవసరం లేకుండానే నార్మల్ డెలివరీ అవుతుందని చెప్పినట్లు బాధితులు తెలిపారు. ఒక్కసారిగా మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా కడుపులో నుంచి నొప్పి వస్తుందని కిందపడి బొర్లీ బాధితులు ప్రాణాలు వదిలింది. ఈ సంఘటనకు పూర్తిగా వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని బంధువులు ఆరోపించారు. ఎందుకంటే మూడు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్న అనిత ను ఏ ఒక్క రోజు కూడా డాక్టర్లు ఆమెను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోలేదని కనీసం పరీక్షిస్తే లేదని ఆరోపించారు. పేరుకే జిల్లా ఆసుపత్రి అయినప్పటికీ ఎవరు డబ్బులు ఇస్తే వారికి వైద్యం చేస్తున్నారంటూ దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఆడపిల్ల పుడితే 3000 మగ బిడ్డ పుడితే 5000 ఇస్తే కానీ కన్న పిల్లలకు కూడా తల్లిదండ్రులకు చూపించాలని పరిస్థితి జిల్లా ఆస్పత్రిలో ఉందని ఈ విషయంపై జిల్లా మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్వయంగా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అవసరమైతే నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆదివాసీల సమస్యల పరిష్కారనికి పోరాటామే మార్గం

- పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు

**ప్రజా వాయిస్ , కొత్త గూడ :** హలో ఆదివాసీ–చలో ఏటూర్ నాగారం ఆగస్టు.17 ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయండి–తుడుం దెబ్బ పిలుపు కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కణ కొత్తగూడ ఆదివాసీల ప్రాంతాల సమస్యలను ఐటీడీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న చలో ఏటూర్ నాగారం– ఆగస్టు 17 ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ పిలుపునిచ్చారు.కొత్తగూడ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల కమిటీ అధ్యర్యం లో చలో ఏటూర్ నాగారం–ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశ్యం, ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం చేపడుతున్న పోరాట కార్యాచరణను మండలం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలపై అధికార యంత్రాంగం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆదివాసీల హక్కులు, చట్టాలు, జీవో ల, సంక్షేమం, అభివృద్ధి, ఆదివాసీ నిరుద్యోగుల మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై ప్రజల గొంతుకను బలంగా వినిపించేందుకే ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించారు. ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసీ ప్రజలు యువతి యువకులు మేధావులు ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కాదలాలి చలో ఐటీడీఏ ఏటూర్ నాగారం ముట్టడి కార్యక్రమన్ని పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల మండల కమిటీ నాయకులు కోటేం నాగేశ్వర్ రావు, ఈసం వెంకన్న, కుంజ సందీప్, తాటి సుదర్శన్ బుర్క లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీహరి ముదిరాజ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**ప్రజా వాయిస్ ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల) :** రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లిలో ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో మంత్రి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పండుగ బాబు, జిన్న పాపయ్య, జిన్న నాంపల్లి, గుమ్మడి బాలకృష్ణ, దుండిగల బాలయ్య, పండుగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావం.. ఆరుతడి పంటల వైపు మొగ్గుచూపండి!

- సర్పంచ్ లక్ష్మి మురహరి రెడ్డి



**ప్రజా వాయిస్ చిగురుమామిడి :** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సర్పంచ్ లక్ష్మి మురహరి రెడ్డి సూచించారు. సీతారాంపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన వ్యవసాయ గ్రామసభలో ఆమె మాట్లాడారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్ పామ్ సాగు లాభాలను, రాబోయే కాలంలో వేరుశనగ, మొక్కజొన్న పంటల ప్రాధాన్యతను వ్యవసాయ విస్తరణ అధికారి ఖలీల్ వివరించారు. ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తున్న ఇంకుడు గుంతలు, ఫాం పాండ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామ్మోహన చారి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎరువులకు ఇక ఆన్‌లైన్ బుకింగ్ తప్పనిసరి

- ప్రత్యక్ష విక్రయాలకు స్వస్తి
- 13వ తేదీ నుంచి బుకింగ్ చేసుకున్న రైతులకే ఎరువుల పంపిణీ
- వ్యవసాయ అధికారి హైమావతి



ప్రజా వాయిస్, శ్రీరంగాపూర్ : శ్రీరంగాపూర్.. మండల ఎరువుల విక్రయాలు, పంపిణీలో మరింత పారదర్శకత తీసుకురావడంతో పాటు రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ బుకింగ్ విధానం అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా ఆగస్టు 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎరువుల ప్రత్యక్ష విక్రయాలు నిలిపివేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి హైమావతి తెలిపారు.
ఆగస్టు 13వ తేదీ నుంచి రైతులు తమకు అవసరమైన ఎరువులను ముందుగా ఆన్‌లైన్‌లో ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ అనే ఆప్ ద్వారా బుక్ చేసుకున్న తర్వాతే డీలర్ల వద్ద నుంచి ఎరువులు పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

### రైతులు తప్పనిసరిగా పాటించాల్సినవి

రైతులు ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు, అవసరమైన ఎరువుల రకం, పరిమాణాన్ని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. బుకింగ్ పూర్తయిన తర్వాత లభించే నిర్ధారణ వివరాలను భద్రపరచుకోవాలని, ఎరువులు తీసుకునే సమయంలో డీలర్‌కు అవసరమైన బుకింగ్ సమాచారాన్ని చూపించాలని పేర్కొంది. ఆన్‌లైన్ బుకింగ్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సహాయం పొందాలని రైతులకు సూచించారు.

### డీలర్లకు కీలక సూచనలు

ఆగస్టు 13 నుంచి ఎరువుల డీలర్లు ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ శాఖ ఆదేశించింది. రైతుల బుకింగ్ వివరాలను పరిశీలించిన తర్వాతే నిబంధనల ప్రకారం ఎరువులు విక్రయించాలని సూచించింది. అలాగే ఎరువుల నిల్వలు, విక్రయాలు, రైతుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో సక్రమంగా నమోదు చేయాలని, రైతులకు ఆన్‌లైన్ బుకింగ్ విధానంపై అవగాహన కల్పించి అవసరమైనప్పుడు బుకింగ్ చేసుకోవడంలో సహకరించాలని డీలర్లకు సూచించారు.

### పారదర్శకతే లక్ష్యం

ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడం, కృత్రిమ కొరతకు అడ్డుకట్ట వేయడం, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా చూడడం, నిల్వలు–విక్రయాలను క్రమబద్ధీకరించడం ఈ కొత్త విధానం ప్రధాన ఉద్దేశమని వ్యవసాయ శాఖ అధికారి హైమావతి తెలిపారు.
రైతులు ఈ మార్పును గమనించి, ఆన్‌లైన్ బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ఇతర రైతులకు తెలియజేసి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## అగ్రవర్ణాల ఆధిపత్యంపై బహుజనులు ఏకం కావాలి

- దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం



**ప్రజా వాయిస్: సిద్దిపేట :** బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన, మైనార్టీ వర్గాలు అగ్రవర్ణాల మాయమాటలు నమ్మి మోసపోకుండా, తమ హక్కుల సాధన కోసం ఐక్యం కావాలని దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో బహుజనులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, నేటికీ అగ్ర వర్ణాల ఆధిపత్యంలోనే మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా వారికే కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు.సిద్దిపేటలో కొందరు అగ్రవర్ణ నాయకులు పేద ప్రజలకు డబ్బులు ఆశ చూపి, తమకు అనుకూలంగా ఫ్లెక్సీలు కట్టించుకుంటూ భ్రమల్లో బతుకుతున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి పోటీ చేయాలనుకుంటున్న అగ్రవర్ణ నాయకులు తాము ఏ పార్టీ తరఫున నిలబడుతున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు బోయ రాములు, గుడిసె ప్రభు రాజ్, మాచవరం మహేందర్, బోదాసు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**దౌల్తాబాద్, ఆగస్టు 12:** దౌల్తాబాద్ మండలం ముబారస్పూర్ గ్రామానికి చెందిన శేరుపల్లి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ముబారస్పూర్ మిత్ర బృందం నాయకులు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మిత్ర బృందం నాయకులు మాట్లాడుతూ యాదగిరి మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యాదగిరి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమవంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బోటుక తిరుపతి, ఉప సర్పంచ్ కొంగరి రాజు, మాజీ ఎంపీటీసీ శేరుపల్లి స్వామి, న్యాలపల్లి లక్ష్మణ్, తుప్పతి నరేష్, జమాల్పూర్ సతీష్, పంజా రాజు, కోనేరు రాము, జక్కుల చందు, నిఖిల్ పాల్గొన్నారు.

## సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా కాన్గల్ గ్రామంలో 7 సోలార్ పవర్ సీసీ కెమెరాల ఏర్పాటు



**ప్రజా వాయిస్, తొగుట :** తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని కాన్గల్ గ్రామంలో సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా 7 సోలార్ పవర్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను సీఐ SK. లతీఫ్ సార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొగుట SI V. నవీన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఐ సార్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం, ప్రజల భద్రతను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత, నేరాల నివారణలో వాటి పాత్రపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు మరియు మోస పూరిత ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

గ్రామస్థుల భద్రతకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నం పెట్టారు.. ఆత్మీయత చాటారు!
- ప్రతి అమావాస్య అన్నదానం.. ఆర్యవైశ్య సంఘం నిర్ణయం



**ప్రజా వాయిస్, దుబ్బాక:** దుబ్బాక పట్టణంలోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని భక్తులు, స్థానికులకు అన్నప్ర సాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు మరియు నిర్వాహకులకు పలువురు అభినం దనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం పెద్దలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## తక్షణమే పాఠశాల తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి

- సరైన ప్రణాళిక లేకుండా విద్యుత్ లైన్ కింద నిర్మాణం
- తరగతి గదుల కొరతతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు
- ప్రజాధనం వృథా కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి: నాయకుడు పెద్దిరెడ్డి
- బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి: యువ న్యాయవాది పి. సంతోష్



**ప్రజా వాయిస్, చర్ల:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండల పరిధిలోని తేగడ ప్రభుత్వ హైస్కూల్‌లో అసం పూర్తిగా నిలిచిపోయిన అదనపు తరగతి గదుల భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక యువత, విద్యార్థులతో కలిసి నిర్మాణం వద్ద నిరసన చేపట్టారు. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

2020–21 సంవత్సరంలో ఎఫ్ఎఫ్‌సీ నిధుల నుంచి రూ.16 లక్షలు మంజూరు చేసి అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతం మీదుగా విద్యుత్ లైన్ ఉండటంతో పనులు మధ్యలోనే నిలిచిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. నిర్మాణానికి ముందు స్థలాన్ని, విద్యుత్ లైన్ల పరిస్థితిని సక్రమంగా పరిశీలించకుండా పనులు ప్రారంభించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. పాఠశాల ఆవరణలో తగినంత స్థలం ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లేకుండా విద్యుత్ లైన్ కింద నిర్మాణం చేపట్టడం వల్ల ప్రజాధనం వృథా అవు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు తరగతి గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతుం డగా, మరోవైపు లక్షల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంపై అధి కారుల తీరుపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి, పరిటాల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకుండా నిర్మాణ పనులు చేపట్టిన వ్యవహారంపై అధి కారులు బాధ్యత వహించాలని అన్నారు. విద్యుత్ లైన్ కింద నిర్మాణ పనులు ప్రారంభించడానికి గల కారణా లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వినియోగించినప్పటికీ భవనం పూర్తికాక పోవడానికి బాధ్యులెవరో గుర్తించి వారిపై చర్యలు తీసు కోవాలని కోరారు. విద్యార్థుల విద్యకు ఇబ్బంది కలగ కుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంతో పాటు, అసంపూర్తి భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు

- గణేష్ నగర్, రంగారెడ్డి నగర్‌లో ఘనంగా నిర్వహణ

**ప్రజావాయిస్, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గణేష్ నగర్‌లో శరత్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలారం బండి ఊరేగింపులో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డితో కలిసి బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జయ శంకర్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా రంగారెడ్డి నగర్‌లో బీజేపీ రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు లోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని నల్ల జయశంకర్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కట్ట కుమార్, పులి బలరాం తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలల్లో డీడీ జాదవ్ అంబాజీ విస్తృత తనిఖీలు

- సోమిని ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస, విద్యార్థులతో కలిసి భోజనం

**ప్రజా వాయిస్ కాగజ్ నగర్:** కొమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ విస్తృతంగా తనిఖీ చేశారు. మంగళవారం బెజ్జూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అనంతరం సోమిని ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ విద్యార్థు లతో కలిసి భోజనం చేసి రాత్రి పాఠశాలలోనే బస చేశారు. విద్యా ప్రమాణాలు, వసతి సౌకర్యాలు, భోజనం, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.

బుధవారం ఉదయం సోమిని స్కూల్ కాంప్లెక్స్ పరి ధిలోని ఎట్టిగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. అనంతరం కామర్గాం, ఏలూర్, సల్గుపల్లి, కుంటన్ మానేపల్లి,



ఖేతిని ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యాబో ధన, భోజన నాణ్యత, భవనాలు, పరిసరాల పరిశు భ్రతను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వైద్యం, పౌష్టికాహారం, సురక్షిత వసతి కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ లక్ష్యమని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పాఠశా లల్లోనే బస చేసి విద్యార్థులతో భోజనం చేసిన తీరుపై విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మురుగు నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- ప్రత్యేక చొరవ తీసుకున్న వడ్ల నందు
- కృతజ్ఞతలు తెలిపిన వికారాబాద్ ఎల్లమ్మ తోట కాలనీ వాసులు



**ప్రజావాయిస్, వికారాబాద్:** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ తోట కాలనీలో రోడ్డుపై మురుగు నీరు పారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సమాచారం అందిన వెంటనే బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ కో–ఆర్డినేటర్ వడ్ల నందు స్వయంగా కాలనీని సందర్శించారు.అక్కడ పరిస్థితిని పరిశీలించిన అనంతరం వెంటనే సకింగ్ మెషిన్ ఏర్పాటు చేసి డ్రైనేజీని శుభ్రం చేయించి, రోడ్డుపై పారుతున్న మురుగు నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్ర తను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన వడ్ల నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లమ్మ తోట కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికా రులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతా మని వడ్ల నందు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంపల శ్రీనివాస్‌ను పరామర్శించిన విలేకరులు,



**ప్రజా వాయిస్ హుస్నాబాద్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంపల శ్రీనివాస్ మాతృమూర్తి ఇటీవల మర ణించిన సంగతి తెలిసిందే. శ్రీనివాస్ తల్లి మరణ వార్త తెలుసుకున్న పలువురు విలేకరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంపల శ్రీనివాస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. శ్రీనివాస్ మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరా లని, ఈ విషాదం నుంచి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని..

- వాంకిడి నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర
- గోదావరిఖని చేరుకున్న ఆసిఫాబాద్ పాదయాత్రికులు
- ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

**ప్రజా వాయిస్ గోదావరిఖని :** తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో చేపట్టిన పాదయాత్ర బుధవారం గోదావరిఖని పట్టణానికి చేరుకుంది. ఆసిఫా బాద్ నియోజకవర్గ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి నాయక త్వంలో వాంకిడి మండలం నుంచి ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు బీఆర్ఎస్ నాయకులు జాడి తిరుపతి, దుర్గం శంకర్‌లు కలిసి ఈ పాదయాత్రను చేపట్టారు. పాదయాత్రగా గోదావరిఖని చేరుకున్న వీరికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, తెలంగా ణకు పట్టిన శని పోయి మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ వద్దు

- గ్యాస్ బుకింగ్ కోసం నెంబర్ ఇచ్చినట్టుగా నెంబర్ ఇవ్వండి
- బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్, కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక

**ప్రజా వాయిస్, చేగుంట :** ఎరువుల యాప్ తో ఇటీవల తెలంగాణ, ఏపీ లో చాలా చోట్ల రైతులు ఈ సమస్యతో రోడ్డు మీదికి వచ్చారు. చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో బుధవారం నాడు మాజీ సర్పంచ్ కొండే మల్లేష్ మా ఆధ్వర్యంలో ఎరువుల బుకింగ్ యాప్ వద్దు అంటూ గ్రామ స్థులతో కలిసి నిరసన వ్యక్తపరిచారు, వారు మాట్లాడుతూ యూరియా బుకింగ్ యాప్ సమస్య యాప్ తో టెక్నికల్ ఇబ్బంది చాలా మంది రైతులకు స్మార్ట్ ఫోన్ వాడడం రాదు. నెట్ సరిగా ఉండదు ఓటిపి, లాగిన్ సమస్యలు ఆధార్ లింక్ లేకపోవడం, సర్వర్ డౌన్ అవ్వడం టైం వేస్ట్, పొలం పనులు వదిలేసి గంటల కొద్దీ యాప్ ముందు కూర్చోవాలి బ్లాక్ మార్కెట్ యాప్ లో బుక్ కాకపోతే ఎక్కువ రేటుకు బయట కొనాల్సి వస్తుంది రైతుల డిమాండ్ యాప్ వద్దు. పాత పద్ధతి లోనే టోకెన్ పాస్ బుక్ ఆధారంగా ఎరువుల దుకాణంలో ఇవ్వాలి, వంట గ్యాస్ బుకింగ్ కోసం ఒక నెంబర్ ఉన్నట్టుగా, ఎరువుల బుకింగ్ కోసం ఒక నెంబర్ ఇవ్వాలి,గ్యాస్ బుకింగ్ కి వేరు వేరు కంపెనీలకు వేరు వేరు నెంబర్లు ఉన్నాయి, అలానే మండలంలో ఉన్న డీలర్లకు నెంబర్ ఇవండీ, ఈ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో ముసలి వాళ్లకు, చదువు రాని వాళ్లకు కష్టం కాల్ కలవడం లేదు బిజీ వస్తుంది, ఆన్లైన్ బుక్ చేయలేరు చాలా మందికి రాదు కాబటి రైతుల ప్రజల డిమాండ్ ఒకటే అన్ని ఎరువుల డిపోల యాజమాన్లకు కలిపి ఒకే టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలి. పంట సీజన్ వరి, మొక్కజొన్నకు, యూరియా టైంకు అందించక పోవడంతో దిగుబడి పడిపోతుంది, ప్రభుత్వం పట్టించుకో వడం లేదు ఫిర్యాదులు చేసినా యాప్ మార్చడం లేదు మాకు టెక్నాలజీ వద్దు, మాకు యూరియా ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం ఏమంటుంది, అక్రమాలను అరికట్టడానికి యాప్ తీసుకొచ్చాము అంటుంది,కానీ అది అబద్ధ ధనవంతులను అధిక ధనవంతులను చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకం, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకం పక్కనపెట్టి రైతులపై వివక్ష చూపకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా చెరువులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్ర మంలో పాల్గొన్న రైతులు, వార్డ్ మెంబర్ ప్రవీణ్, కిషన్, నర్సింలు, స్వామి శ్రీను రవి సురేష్ స్వామి రాజు శ్రీను శంకర్ ప్రదీప్ ఎలాగౌడ్ రమేష్ శేఖర్ బాలయ్య, వార్డ్ నెంబర్ కళమ్మ, మహిళ రైతులు సౌందర్య, అన్నపూర్ణ దుర్గమ్మ, రైతులు పాల్గొన్నారు,



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం

- తొగుట సీఐ ఎస్‌కే లతీఫ్



**ప్రజా వాయిస్ దౌల్తాబాద్ :** నేరాల నియంత్రణతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. దౌల్తాబాద్ మండలం ముత్యంపేట, రాయపోల్ గ్రామంలో సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితు లను గుర్తించడంలో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు.

అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అను మానాస్పద లింకులను క్లిక్ చేయడం, మోసపూరిత ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరి తోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవా లని అన్నారు. గ్రామస్థుల భద్రతతో పాటు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉప యోగకరంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన పోలీసు అధికారులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో దౌల్తాబాద్, రాయపోల్ ఎస్సైలు అరుణ్ కుమార్, మానస, సర్పంచ్ లు సునీత స్వామి, మాసంపల్లి రాజు, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కోసం ఇక యాప్‌లోనే బుకింగ్!

- మోమిన్‌పేట్ మండలంలో ఎఫ్ఎఫ్ఎస్ విధానం అమలు
- వ్యవసాయ అధికారి రామకృష్ణారెడ్డి



**ప్రజావాయిస్/మోమిన్‌పేట్:** రైతులకు ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టి లైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్ విధానం మోమిన్‌పేట్ మండలంలో ఆగస్టు 6వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఇకపై రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ముందుగానే ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతులు తమ ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫార్మర్ ఐడీ ఉన్న రైతులు ఫార్మర్ ఐడీ లేదా ఆధార్ నంబర్‌తో లాగిన్ అయి, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా వివరాలను ధ్రువీకరించుకోవచ్చు. ఫార్మర్ ఐడి లేని రైతులు ఆధార్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసి నమోదు చేసుకోవచ్చు. పంట వివరాలు నమోదు తప్పనిసరి భూమి వివరాల నమోదు పూర్తయిన తర్వాత ప్రస్తుత సీజన్‌లో సాగు చేయనున్న పంట వివరాలను నమోదు చేయాలి. ఏ భూమికి ఎరువులు అవసరమో ఎంపిక చేసి, అవసరమైన ఎరువుల పరిమాణాన్ని నమోదు చేయాలి. భూమి విస్తీర్ణం, పంట ఆధారంగా యాప్‌లో జనరల్ ఫర్టిలైజర్ రికమండేషన్ (జీఎఫ్ఆర్) కూడా అందుబాటులో ఉంటుందన్నారు.

# ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆర్టీసీ లో ఎలక్ట్రానిక్ ఆటోల ఆలోచన విరమించుకోవాలని ఆటో యూనియన్ జేఏసీ నాయకుల నిరసన.



**ప్రజా వాయిస్, బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్టరాం కుమార్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు సాయిని రాజం మాట్లాడుతూ 2023 ఎన్నికలక కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు ఆటో సంక్షేమ బోర్డు ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ఇవ్వడం వలన 200 మంది ఆటో డ్రైవర్ వాడి కోల్పోయి, ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబానికి 25 లక్షల పరిహారం అందజేయాలి. ఎలక్షన్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి ఆర్టీసీలో ఫస్ట్ మైల్ టు లాస్ట్ మైల్ ఎలక్ట్రిక్ ఆటోలు ఆర్టీసీలో తీసుకొస్తున్నా అనే ఆలోచన విరమించుకోవాలి, ఇప్పటికే ఆటో డ్రైవర్లకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోల్పోయింది. మొత్తానికి ఆటోలు లేకుండా చేద్దామన్న ప్రయత్నంలో ఇది ఒక కుట్ర ఆటో డ్రైవింగ్ లైసెన్సులు కూడా రద్దు చేశారు. తిరిగి ఆటో డ్రైవింగ్ లైసెన్స్ మళ్లీ మంజూరు చేయాలి, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు13వ తేదీన హైదరా బాద్ సుందరయ్య భవన్ లో సమావేశం 17 తారీకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఆటో డ్రైవర్ అధిక సంఖ్యలో పాల్గొనలని చెప్పడం జరిగింది.

# మృతుడి కుటుంబానికి ₹99,748 ఆర్థిక సాయం అందజేత...

- రేకొండ పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో నామినీకి నగదు పంపిణీ..



**ప్రజా వాయిస్ /చిగురుమామిడి:** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మృతి చెందారు.ఆయన మరణంతో కుటుంబానికి రావాల్సిన పొదుపు మొత్తాలను సంఘం ప్రతినిధులు బుధవారం రజిత (నామినీ)కు అందజేశారు.రమేష్‌కు రావాల్సిన నియమిత పొదుపుల బోనస్ 12వేలు,సాధారణ పొదుపులు 7,748రూపాయలు,సామూహిక నిధి క్లెయిమ్ 1, 2ద్వారా 70వేలు,అభయ నిధి కింద 10వేలు మొత్తంగా 99,748 రూపాయల నగదును నామినీకి అందజేసినట్లు సంఘం అధ్యక్షులు చెంచాల దిలీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి, పోగుల రవీందర్, పిరిల్ల వేణు,చంచల భూమేష్,కనకం రఘు,చంచల వెంకటస్వామి,చంచల సురేష్,సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు బేరి హరీష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ పిలుపు



**ప్రజా వాయిస్, ఇబ్రహీంపట్నం :** సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జ్ రేణుకుంట్ల సాగర్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సామాజిక, ఆర్థిక అసమానతలపై పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయ సాధనే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చెట్టుపల్లి లక్ష్మణ్, హరిదాస్, సురేష్, శ్రీను, రాజాం, గంగాధర్, దిలీప్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నం పెట్టారు.. ఆత్మీయత చాటారు!
- ప్రతి అమావాస్య అన్నదానం.. ఆర్యవైశ్య సంఘం నిర్ణయం

**ప్రజా వాయిస్, దుబ్బాక :** దుబ్బాక పట్టణంలోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని భక్తులు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, సభ్యులు మరియు నిర్వాహకులకు పలువురు అభినందనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం పెద్దలకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మండల అభివృద్ధి ప్రణాళిక పై సమావేశం


- మండల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
- ఎంపీడీవో తాళ్లూరి రవి



**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల అభివృద్ధి ప్రణాళిక తయారీపై ఎంపీడీవో రవి అధ్యక్షతన బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో వివిధ శాఖల అధి కారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మండల అభివృద్ధి ప్రణాళికను రూపొందించే క్రమంలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న నిధులు, ప్రతిపాదిత కార్యక్రమాలు, అవసరమైన నిధులు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. 2026-27 సంవత్సరానికి తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు, ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్న నిధులు, ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, ప్రతి పాదిత పనులు తదితర వివరాలను మండల అభివృద్ధి ప్రణాళి కలో పొందుపరచాలని సంబంధిత శాఖల ధికారులను ఎంపీడీవో రవి కోరారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో ప్రస్తుతం ప్రత్యేకంగా బీపీడీపీ కోసం కేటాయించిన నిధులు అందుబాటులో లేవని తెలియజేశారు. అదే విధంగా తమ శాఖల ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, ప్రభుత్వ పథకాల పరిధిలోని నిధులను ఆయా శాఖల కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివ రించారు. మండల అభివృద్ధి ప్రణాళికలో గుర్తించిన అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా, అందుబాటులో ఉన్న వివిధ శాఖల నిధులను కన్వర్జెన్స్, సమన్వయ విధానంలో వినియోగించుకునే అవకాశాలను పరిశీ లించి, మండల సమగ్ర అభివృద్ధికి అవసరమైన కార్య క్రమాలను చేపట్టాలని సమావేశంలో అధికారులను ఎంపీడీవో కోరడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి యు.ఎస్.పి.సి నాయకులు

- 6 విడుదల డిఏలను వెంటనే విడుదల చేయాలి
- 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కుఆప్షన్ ఇవ్వాలి
- పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



**ప్రజా వాయిస్, వనపర్తి :** పాఠశాల విద్య మరియు ఉపా ధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూ.ఎస్. పి. సీ ఆధ్వర్యంలో బుధవారం పానగల్ డిప్యూటీ తహసీ ల్దార్ అశోక్ కుమార్ కు వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి వినతిపత్రం అందించడం జరి గిందన్నారు. ప్రధానంగా నివేదికను వెంటనే తెప్పిం చుకుని, 01.07.2023 నుండి అమలు చేయాలి. ఉపా ధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల (డిఏ) లను వెంటనే విడుదల చేయాలి.2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కు ఆప్షన్ ఇవ్వాలి. సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలి. బీఈడీఅర్హతలు ఉన్న ఎస్జీటీ లందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలి. ఈ హెచ్ సి టి ని బలోపేతం చేయాలి అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందే టట్లుగా తగిన చర్యలు తీసుకోవాలి. Go. No. 25 ని సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపా ధ్యాయులు ఉండాలి. కాంట్రాక్ట్ టీచర్లుగా పనిచేస్తున్న డీఎస్సీ 2008 ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి. పాఠశాలల మూసివేత (27 వేల నుండి 4 వేలకు కుదింపు )ఆలోచనను విరమించుకోవాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కు అందించారు .సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న రాష్ట్ర రాజధానిలో వేలాది మంది ఉపా ధ్యాయులతో భారీ నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ పానగల్ మండల ప్రధాన కార్యదర్శి రాముడు, టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి గడ్డం మురళి,సీనియర్ నాయకులు శివుడు, మధు సిపిఎస్ జిల్లా అధ్యక్షుడులేటి తదిత రులు పాల్గొన్నారు.

# జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ

- ఎల్ నినో పరిస్థితుల్లో నిమ్మ గడ్డి సాగు మేలు
- నూతనం గా మహిళా సంఘాల సహ కారంతో మండలాల లో నిమ్మ గడ్డి సాగు



**ప్రజా వాయిస్, కొత్తగూడ:** గంగారం మండలాల్లోని పలు గ్రామాలు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల ప్రకారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, డా.ఎ.ప్ర శాంత్, హెడ్ మరియు ప్రధాన శాస్త్రవేత్త, ఉద్యాన పరి శోధన స్థానం మల్యాల, కొత్తగూడ, గంగారం మండ లాల్లోని పలు గ్రామాలను సందర్శించారు. నిమ్మ గడ్డి సాగు ఈ పంట తేలికపాటి భూములలో తక్కువ నీటితో పండే బహువార్షిక పంట. ఈ పంట నుండి తీసిన నూనెను సుగంధ తైలంగా, ఆయుర్వేదంలో, సౌందర్య సాధనాలలో, దోమల నివారణలో, హెర్బల్ టీ గా మొదలైన గృహ అవసరాలలో నిత్యం వాడుతారు. ఈ పంట సాగును పిలకల ద్వారా సాగు చేస్తారు. ఒక్క సారి నాటితే, నాటిన ఆరు నెలల నుండి మొదటి కోత, తరువాత ప్రతీ మూడు నెలల కొకసారి కోత ఇచ్చే పంట. ప్రతీ కోతలో 3 నుండి 4 టన్నుల నిమ్మ గడ్డి వస్తుంది. (సంవత్సరానికి 10 నుండి 12 టన్నుల నిమ్మ గడ్డి). ఒక టన్ను నిమ్మ గడ్డి ద్వారా 5 కిలోల నిమ్మ గడ్డి నూనె (సంవత్సరానికి 50 నుండి 60 కిలోల నూనె). కోతుల, కుక్కల, దొంగల బెడద లేదు. మార్కెటింగ్ & బై బ్యాక్ సౌకర్యం కలదు. ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం.

**కొత్తగూడ మండలంలో:** మైలారం, కిష్టాపురం, కార్లై తదితర గ్రామాలలో గీతాంజలి గ్రామ ఐక్య సంఘం వారి క్షేత్రాలను సంఘ సభ్యులతో సందర్శించి నిమ్మగడ్డి సాగు పై అవగాహన చేసినారు. ఈ అవగా హన కార్యక్రమాలలో వి ఓ ఏ సీసీ కె.విజయ,బి. సారంగపాణి, వెంకటయ్య, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

**గంగారం మండలంలో:** మండల సమాఖ్య కార్యాల యంలో గ్రామ ఐక్య సంఘ సభ్యులకు నిమ్మ గడ్డి సాగు పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, నిమ్మ గడ్డి విజయగాథ రైతుల వీడియో లను ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీకాంత్, ఏపీఎం ఉపేందర్, సీసీ లు సాంబయ్య, శ్రీరామ, మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, రైతులు పాల్గొన్నారు. మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ఎల్ నినో పరిస్తితులలో రైతులకు పంట మార్పిడి చేసి ఆరుతడి పంటలు, కూరగాయలు, నిమ్మ గడ్డి పంటలు సాగు చేయాలని తెలిపారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ,వెదురు మొద లైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన &పట్టు పరిశ్రమ అధికారి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వంఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి

- డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్



**ప్రజా వాయిస్, కొత్తగూడ :** తహసిల్దార్ కి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మెమోరండం ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా డి టి ఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల .భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిల సమస్యల పరిష్కారం కొరకు మూడు దశల పోరాటా కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగింది. మొదటి దశలో భాగంగా 07. 08. 2026 రోజున పాఠశా లలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా నేడు మండల తహసిల్దారుల కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేసి, మెమోరండంను ఇవ్వడం జరుగుతున్నది. అయినా ప్రభుత్వం స్పందించినట్లయితే, మూడవ దశలో జిల్లా కేంద్రంలో 19వ తారీఖు నాడు ధర్నాను నిర్వహించబోతున్నాము. ఆ తర్వాత 29 తారీఖున ఇందిరా పార్క్ ఎదురుగా ధర్నాను నిర్వహించబోతున్నాము .కావున వెంటనే ముఖ్యమంత్రి గారు స్పందించి ఈ క్రింది 29 సమస్యలను పరిష్కరించవల సిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. పి ఆర్ సి నివేది కను తెప్పించుకొని 2023 నుండి అమలు చేయాలని ,పెండింగ్ లో ఉన్న ఆరు డిఏలను ప్రకటించాలని, పెండింగ్ బిల్లుల బకాయిలను ఉద్యోగులకు, పెన్షన ర్లకు విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్నిను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాట్ల .పోట్టయ్య, జాటోతు. జుమ్మేలాల్, డి సుధాకర్, ఎం. రాజ్ కుమార్, ఎండి పాషా మీయ, ఎం. సూరయ్య తదిత రులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా కు జిల్లా విద్యార్థిని ఎంపిక



**ప్రజావాయిస్/వికారాబాద్:** కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని మారుమూల గ్రామం సామాన్య కుటుంబానికి చెందిన విద్యార్థిని నిరూపించింది.. ఒక సాధారణ బ్యాటరీ మెకానిక్ కూతురు దేశంలోనే అతన్నత ప్రమాణాలు గల స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా ట్రయినింగ్ సెంటర్ కు ఎంపికయ్యింది..కుల్కచర్ల మండలం చెల్లాపూర్ కు చెందిన విశ్వనాధ్ గౌడ్ విద్య దంపతులు పరిగిలో నివాసం ఉంటున్నారు. వారి కూతురు అక్షర శ్రీ ప్రస్తుతం తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హాకింపేట్ లో 9వ తరగతి చదువుతుంది. తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ లో చదువుతూ ప్రస్తుతం ఫెన్సింగ్ విభాగం లో శిక్షణ పొందుతుంది. గతంలో నాలుగు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రెండు గోల్డ్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించింది. ఇప్పటి వరకు ఫెన్సింగ్ విభాగంలో మూడు నేషనల్స్ అడగా మహారాష్ట్ర, మణిపూర్ నేషనల్స్ లో మెడల్స్ సాదించింది. ఇటీవల ఉత్తరప్రదేశ్ వారణాసి జరిగిన పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొని అరింటికి ఆరు విభాగల్లో గెలుపొందటం ద్వారా సత్తా చాటింది.. ధీంతో విద్యార్థినిని స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా వారణాసి కి ఎంపిక చేశారు.. సాయి అకాడమీ మరియు స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి కామన్ వెల్త్ , ఆసియా తదితర అంతర్జాతీయ స్థాయి క్రీడాల్లో పాల్గొనేందుకు నిష్ణాతులుగా తయారు చేయనున్నారు. తెలంగాణ నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక వగా జిల్లా నుండి అక్షర శ్రీ ఎంపికయ్యింది.ఊహించని రీతిలో ఎంపికవటంపై క్రీడలు మరియు యువజన విభాగం వికారాబాద్ జిల్లా అధికారి నర్సింలు, హకింపేట్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్పన,ఫెన్సింగ్ కోచ్ సందీప్ విద్యార్థిని ని అభినందించారు. తల్లి దండ్రులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# హెచ్ఐవి నివారణ అందరి బాధ్యత



**ప్రజా వాయిస్, కామారెడ్డి :**హెచ్ఐవి నివారణ మన అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐఈసీ ( తీవ్రతరమైన విజ్ఞాన సమాచారం-అవగాహన) కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ వెంకట్ తో పాటు ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వెంకట్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో భాగంగా... విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రెండు నెలల పాటు వివిధ కేంద్రాలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం హెచ్ఐవి ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునేందుకు గాను క్యూ ఆర్ కోడ్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ప్రమాదకర వ్యక్తులు క్యూఆర్ కోడ్ పోస్టర్లను సద్వినియోగం చేసుకుని, సేవలను పొందాలని కోరారు. అవసరమైతే 1097 కి డయల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ రవీందర్ గౌడ్, హెచ్ఐవి నివారణ జిల్లా అధికారి ప్రదీప్ కుమార్, ఏ ఆర్ టి వైద్యులు స్నేహా, ఆంచల్, వై ఆర్ జి కేర్ ఉమ్మడి జిల్లా డీఆర్పీ గర్దాస్ సుధాకర్, కౌన్సిలర్లు మేక నాగరాజు, మిరుదొడ్డి శేఖర్, పాముల లలిత కుమారి, మెహరాజ్, చిరంజీవి, ప్రవీణ్ గౌడ్, ఎస్ ఎస్ కే మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహోత్సవం మొక్కలకు రక్షణ కరువు...!

- నాటిన చెట్లను నరికివేత.. స్వార్థ ప్రయోజనాల కోసమేనంటున్న స్థానికులు..!!



**ప్రజా వాయిస్ టేక్మాల్:** పర్యావరణ పరిరక్షణ, గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి విఘాతం కలిగించే ఘటన టేక్మాల్ మండలం కాద్లూర్ లో చోటుచేసుకుంది. వన మహోత్సవంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం పచ్చదనం పెంచేందుకు వేలాది మొక్కలను నాటుతున్నప్పటికీ, వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను కొందరు విస్మరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యక్తిగత అవసరాలు, స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు చెట్లను నరికివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి పెంచిన చెట్లు ఒక్కసారిగా నేల కొరిగిపోవడంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

చెట్ల నరికివేతకు పాల్పడిన వారిని గుర్తించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఇకపై వన మహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను కాపాడేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

"పచ్చదనం కోసం నాటిన చెట్లను కాపాడాల్సింది పోయి నరికివేయడం సరికాదని, అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.